# కర్నూలు । నంద్యాల వార్త

11 అక్టోబరు, 2022 మంగళవారం పేజీలు 4


# డ్రాప్ ఔట్స్‌ను పాఠశాలలో చేర్పించాలి : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు

**: స్పందన దరఖాస్తులను సరైన రీతిలో పరిష్కరించడంతో పాటు ఫోటోలను అప్లోడ్ చేయాలి**

**కర్నూలు, అక్టోబర్, 10, ప్రభాతవార్త :** స్పందన దరఖాస్తులను సరైన రీతిలో పరిష్కరించడంతోపాటు వాటికి సంబంధించిన ఫోటోలతో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ తదితరులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం స్పందన అర్జీల పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రాప్స్ అయినా ప్రతి ఒక్క పిల్లవాడిని పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఒకవేళ వారు నిజంగా వలసలు వెళ్లి ఉంటే సరైన కారణంతో వారికి సంబంధించిన వివరాలను పంపాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఉన్న పాఠశాలల్లోని విద్యార్థులను పరిశీలించి వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా సచివాలయ సెక్రెటరీ సంతకం చేసి మండల విద్యాశాఖ అధికారి వారు కౌంటర్ సైన్ చేసి పంపాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కర్నూల్ అర్బన్ పరిధిలో ఎక్కువగా పిల్లలు డ్రాప్ ఔట్స్ అయ్యారని అందుకు సరైన కారణాలు తెలపాలని డీఈఓ ను ఆదేశించారు. అంగన్వాడీ తనిఖీలకు సంబంధించి ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు వారికి సంబంధించిన యాప్ లో వివరాలు నమోదు చేయడం లేదని అందుకు సంబంధించి ఎంపీడీవో వారు సదరు బాధ్యతను తీసుకొని మహిళా పోలీసులు సేకరించిన వివరాలను




అందులో పొందుపరిచేలా చూడాలని జడ్పీ సీఈవో ఆదేశించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల వల్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారా లేదా అని సచివాలయాల నుండి టెస్టిమోనియల్స్ ను సేకరించేలా చూడాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

# రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర..
# వాల్‌పోస్టర్లు విడుదల

**ఆదోని, అక్టోబరు 10, ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్, ఏపిసిసి మైనార్టీ చైర్మన్ దాదా గాంధీ, రాష్ట్ర మైనార్టీ నాయకుల ఆదేశాల మేరకు ఆదోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, కర్నూలు పార్లమెంట్ మైనార్టీ చైర్మన్ ఎండి నూర్‌లు రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర వాల్‌పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర ఈ నెల 18న ఉదయం 6గంటలకు క్షేత్రగుడి నుండి పాదయాత్ర మొదలవుతుందన్నారు. ఆదోనికి 19వ తేదీన ఉదయం 10గంటలకు ఓవర్‌బ్రిడ్జి దగ్గరకు చేరుకుంటారని తెలిపారు. ఈ భారత్ జోడో పాదయాత్రలో పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు భారీఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మైనార్టీ నాయకుడు రఫిక్ అహ్మద్, ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు జైరామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తాయన్న, ఎండి బేగ్, ఎండి హనీఫ్ తదితరులున్నారు.



**మండలకేంద్రమైన కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాల ఆవరణం మురికి నీటితో కంపు కొడుతోంది. వర్షపు నీరు మొత్తం నెలల తరబడి ఉన్నత పాఠశాలలో నిల్వ ఉంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వం నాడు- నేడు పథకం కింద పాఠశాలలను కార్పోరేట్‌కు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా నేటికీ కొన్ని పాఠశాలల్లో కనీస వసతుల లేమి కలచి వేస్తోంది. కొలిమిగుండ్ల ఉన్నతపాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేని కారణంగా పాఠశాలలో వర్షపు నీరు నెలల తరబడి నిలిచి చిన్నపాటి కుంటను తలపిస్తోంది. ఎక్కువ రోజులు నీరు నిల్వ వున్న కారణంగా మురికిగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో విద్యార్థులు పాఠశాల ఆవరణంలో క్రీడలు నిర్వహించుకోవాలన్నా, బయట తిరగాలన్నా తీవ్ర ఇబ్బందికరంగా మారింది.**

2లో



- కంపు కొడుతున్న కొలిమిగుండ్ల హైస్కూల్
- విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం
- రోగాలు ప్రబలే అవకాశం
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ
- పట్టించుకోని పాలకులు ..
- ఐదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని దుస్థితి ..

కొలిమిగుండ్ల, ప్రభాతవార్త





# పాఠశాలా.. మురికి కుంటా..!

# ప్రజలవద్దకే పరిపాలన..

**- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడి**

**నంద్యాల క్రైం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సచివాలయం ద్వారా ప్రజల వద్దకే పరిపాలన అందించడం జరుగుతుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు పేర్కొన్నారు. అనాడు పాదయాత్రలో ప్రజాసమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను తూచతప్పకుండా నెరవేర్చడం జరుగుతుందన్నారు. సోమవారం నడిగడ్డ 5వ వార్డు ప్రాంతంలోని ఆ వార్డు కౌన్సిలర్ ఆరీఫ్ అధ్వర్యంలో రూ.5 లక్షల వ్యయంతో సచివాలయ భవన మరమ్మత్తుల పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాలన ముఖ్యమంత్రి అందిస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో పడిందని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, చైర్‌పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్, మాజీ కౌన్సిలర్ చాంద్‌బి, ముస్లీం మైనార్టీ నాయకులు, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, డిఇలు మధుకుమార్, ఎఇలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# చేయూతలో.. చేతివాటం..!

**- గాడి తప్పుతున్న సచివాలయ వ్యవస్థ**




**ఆదోని రూరల్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనందించాలనే ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు సంక్షేమ పథకాల పర్యవేక్షణ సచివాలయ అధికారుల చేతిలో పెట్టింది. అయితే ప్రభుత్వం ఒకవైపు అవినీతి నిర్మూలనను అరికట్టాలనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాల నగదును లబ్దిదారుల యొక్క ఖాతాలోకి నేరుగా జమచేస్తుంది. ప్రభుత్వం ఈ విధంగా చేయడం వలన అవినీతి అక్రమాలకు తావు లేకపోవడంతో అక్రమార్కులు సంక్షేమ పథకాల జాబితా సిద్ధం చేసే సమయంలో సంక్షేమ పథకాల నుంచి వచ్చే నగదులో తమకింత ముడుపులు ఇస్తేనే జాబితాలో పేర్లు ఉంచుతామని లేకపోతే మీకు సంక్షేమ పథకాలు రాకుండ చేస్తామని లబ్దిదారులను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ చేయూత పథకం కింద 45-60సం॥ల వయసు కలిగిన మహిళలకు ప్రభుత్వం రూ.18,750ల నగదును పంపిణీ చేసింది. రాష్ట్రంలో ప్రతిఒక్కరు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందచేస్తుంది. అయితే ఈ సచివాలయ వ్యవస్థ ద్వార ప్రజలకు మేలు జరుగుతుందనుకుంటే కానీ ఇక్కడ మాత్రం గాడి తప్పి సచివాలయ సిబ్బంది ముడుపుల కోసం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విధంగా చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న లక్ష్యం ఎక్కడ నెరవేరుతుందని ఇలాంటి అవినీతిపరులపై జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటారో..లేదో..వేచిచూడాలి మరి..!

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**: స్పందన కార్యక్రమానికి 110 ఫిర్యాదులు..: జిల్లా ఎస్పీ**

**కర్నూలు క్రైమ్, అక్టోబర్, 10, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 110 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కుమారుడు అన్నం పెట్టడం లేదని ఇట్లు పొలాలు బర్రెలు తీసుకుని మాకు ఏమి లేకుండా చేసి అనాథలుగా చశారని న్యాయం చేయాలని తుగ్గలికి చెందిన చిన్న అంజనేయ ఫిర్యాదు చేశారు. ఎల్ అండ్ టి కంపెనీలో సూపర్ వైజర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేశారని కర్నూలు బాలజీ నగర్ కు చెందిన రమేష్ ఫిర్యాదు చేశారు. కార్ జజార్ మరియు కారు సర్వీస్ పాయి ంట్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టించి మోసం చేశారని కర్నూలుకు చె ందిన అబ్దుల్ వసీమ్ ఫిర్యాదు చేశారు. కర్నూలు బుధవారపేటలో మాస్థలం ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆదోనికి చెందిన సుజాత ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ స్పెషల్ బ్రించ్ డిఎస్పీ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.




# ఈరోజు నేను ఖండిస్తే తప్పు చేసేవారు ఆగిపోతారు..!

**- అధికార పక్షం తప్పులు చేస్తేనే కదా నాకు.. మా పార్టీకి కలిసొచ్చేది..**
**- మాజీ శాసనసభ్యులు మీనాక్షినాయుడు**

**ఆదోని, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ఈరోజు నేను ఖండిస్తే తప్పులు చేసేవారు ఆగిపోతారని అధికార పక్షం తప్పులు చేస్తే కదా నాకు..మా పార్టీకి కలిసివచ్చేదని మాజీ శాసనసభ్యులు మీనాక్షినాయుడు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన పైవిధంగా స్పందించారు. తెదేపా అధినాయకుడు చంద్రబాబునాయుడే మీ నియోజకవర్గ సమస్యలపై గళమెత్తండని చెపుతున్నా..మూడేళ్ళైనా ఎందుకు సమస్యలపై గళమెత్తలేకపోతున్నారు..?ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ప్రజలకు తెలుసు.. సోషల్ మీడియా ద్వార పౌరులు నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నిస్తున్నా..?ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలు మిమ్మల్ని రెండోస్థానంలో కూర్చోబెడితే మీరు మౌనం వహించడంలో అంతర్యమేమిటి..?ప్రశ్నించిన వారిపై దాడులు జరిగినా..కనీసం నోరు కూడ ఎత్తలేకపోయారెందుకు..? ఇలాంటి కొన్ని ప్రశ్నలకు మీనాక్షినాయుడు కొంత అసహనంతో సమాధానం చెబుతూ ఏం మాట్లాడాలి..వెళ్లి బాంబులేసుకోవాలా.. చెప్పండి..రాజకీయం ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కోలా ఉంటుంది. మన నియోజకవర్గ ప్రజలకు రోజు ఏం జరుగుతుందనేది బాగా తెలుస్తుంది. చెడు అనేది అది ఎంత జరిగితే మాకు అంత మంచిదనేది నా సిద్ధాంతమని నాయుడు తెలిపారు. నేను రాజకీయాలకు ఎప్పుడు భయపడను అలాంటి రాజకీయం నేను చేయను కూడా. అనవసరంగా ఎవరిపైనా మాట్లాడను అతడికి చెడ్డపేరు వస్తే నాకే అదనంగా మంచిది. ఒకవేళ ఖండిస్తే వచ్చేదేమీ..?ఖండిస్తే ఏమొస్తుంది చెప్పండి అలా ఖండిస్తే తప్పు చేసే వారు జాగ్రత్త పడతారు.. అప్పుడు నాకేం ప్లస్ అవుతుంది. ఖండించడం వలన మా పార్టీకి కూడ ప్లస్ కాదు..నేను తెలివితో రాజకీయం చేస్తాన ఖండించి ఆ అవకాశం వేరే వాళ్లకు ఎందుకివ్వాలి. ఆ అవకాశం మేమే పొందుతాం. ఇప్పుడు ఖండిస్తే వచ్చేదేమీలేదు. నియోజకవర్గంలో జరిగే ప్రతి అవినీతికి సంబంధించి నా దగ్గర ప్రతిఒక్కరి చిట్టా ఉంది. సమయం సందర్భం వచ్చినప్పుడు అందరి చిట్టాలు విప్పుతాను..జనసేన నాయకులు మా పార్టీపై కూడ తప్పుగా మాట్లాడుతారు. 60/40అంటే అంటారు..అసలు 60/40అంటే ఏంటి ఏదోఒకరోజు నేను సమాధానం చెబుతాను. జనసేన వాళ్ల ప్రెస్‌మీట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వారిపై దాడి జరిగింది. జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ దాడి విషయమై ఓ మాట నాకు చెప్పొచ్చు కదా..?ఇలా మా జనసైనికుడిపై దాడి జరిగింది వచ్చి పరామర్శించండని



చెబితే వచ్చేవాడిని కదా..?అని మీనాక్షినాయుడు వ్యాఖ్యానించారు. మైనార్టీ కాలనీలో రోడ్లు, కాలువలు సరిగా లేవనే ప్రస్తావన తీసుకువస్తే చెప్పాను కదా నేను ఏమీ మాట్లాడను..ప్రశ్నించను..ఖండించనని..ఈ విషయం ఇంతటితో వదిలేయండని మాటమార్చి విలేకర్ల సమావేశాన్ని మీనాక్షినాయుడు ముగించేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి..

**- కలెక్టర్, ముఖ్యమంత్రి కో-ఆర్టీనేటర్**

**నంద్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మూడవ విడత రైతుభరోసా కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఈనెల 17న ఆళ్లగడ్డకు వస్తున్నారు. రైతుభరోసా కార్యక్రమాని న్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రాకకోసం పకడ్బంది ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ముఖ్యమంత్రి కార్యక్రమాల కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై వారు సమీక్షించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆళ్లగడ్డ శాసన గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, ఇన్‌చార్జీ ఆర్డీఓ మల్లిఖార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రోటోకాల్ ప్రకారం అప్పగించిన పనుల్లో



జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. హెలిప్యాడ్ చుట్టు బారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు దుమ్ములేకుండా వాటరింగ్ చేయాలని ఆర్‌అండ్‌బి ఎస్ఇ, అగ్నిమాపక అధికారులను అదేశించారు. దారి పొడువును బారికేడింగ్‌లు ఏర్పాటు చేయాలి. వైపిఎం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగసభ ప్రాంగణం అలంకరించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. పట్టణంలో అడుగడుగున పోలీస్‌బందోబస్తును నియమించారు. బహిరంగసభ ప్రదేశాన్ని హెలిప్యాడ్ మైదానాన్ని వారు పరిశీలించి పలు అదేశాలు జారీచేశారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా బహిరంగసభ ప్రాంగణానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. దారిపొడువున అలంకరించాలని అదేశించారు. ఆర్డీఓ శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు కులధృవీకరణ పత్రాలతో ఉద్యోగం పొందిన..
# 6 మందిపై జేసి విచారణ

**నంద్యాల విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** జిల్లాలో తప్పుడు సర్టిఫికెట్లపై అనేక మంది ఉద్యోగాలు చేస్తున్నారని లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు మేరకు నేడు జాయింట్ కలెక్టర్‌చే విచారణ జరుపుతున్నట్లు ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా బిటిఎఫ్ అధ్యక్షులు సతీష్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో పలువురు తప్పుడు కులాల సర్టిఫికెట్లతో పేర్లుమార్చుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి లక్షలాది రూపాయలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని అందులో అరుగురు అభ్యర్థుల పూర్తి అధారాలతో కూడిన వివరాలతో లోకాయుక్తకు ఈఏడది జనవరి 4న ఫిర్యాదుచేశామని పేర్కొన్నారు. ఈఫిర్యాదుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కులసర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ విచారణ చేపట్టనున్నారు. జిల్లాలోని నందికోట్కూరు, పాములపాడు, పాణ్యం మండలాల తహశీల్దార్‌తో పాటు ఫిర్యాదుదారులు హాజరుకావాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొందరు మెదరీ కులస్థులు, ఎస్సీ కులస్థులు కుల సర్టిఫికేట్లను మార్పుచేసుకున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరుగురిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హాజరుకావాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం దొంగసర్టిఫికేట్లు సృష్టించి బిసిలు ఎస్సీలుగాను, ఓసిలు బిసిలు, ఎస్సీలుగాను దొంగసర్టిఫికేట్లను సృష్టించుకొని ఉద్యోగాలు సంపాదించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నిజనిర్ధాన జరగాలంటూ ఈవిచారణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# వెలుగోడులో గడప గడప..

- **ఎమ్మెల్యే శిల్పాను ఘనస్వాగతం పలికిన తాండా వాసులు**
- **వైకాపాతోనే అర్హులకు నేరుగా సంక్షేమ ఫలాలు**
- **గడపగడపతో అన్ని సమస్యలు పరిష్కారం**

**వెలుగోడు అక్టోబర్, 10, ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణంలోని జమ్మీనగర్ కాలనీలో సోమవారం శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి గడపగడప కార్యక్రమానికి చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మీనగర్ తాండా వాసులు తమ సంప్రదాయ వస్త్రాలు ధరించి నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యే శిల్పాకు ఘనం స్వాగతం పలికారు. ఎంపీటీసీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కాలనీలోని శ్రీసేవా లాల్ దేవాలయ వద్ద కళ్యాణ మండప నిర్మాణానికి రూ.10లక్షల విరాళాని కాలనీ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచి ్చన అన్ని హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుగా ప్రకటించిన క్యాలెండర్ తేదిల ప్రకారం బటన్ నొక్కి నేరుగా బ్యాంక్ ఖాతాలో జమా చేస్తున్నారన్నారు. గ్రామాలలోని సమస యలు గ్రామాలలోనే పరిష్కరించడానికి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి చేసి 50 కుటుంబాలకు వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజల సమానంగా సేవలు అందిస్తూ దేశంలోనే ప్రథమ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి ఘనత దక్కిందన్నారు. ఇంకా ఏవైన సమస్యలు ఉన్న, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులు సక్రమంగా చేరుతున్నాయో తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను ప్రజల వద్ద వెళ్ళడానికి గడపగడప కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకొని సంబందిత అధికారులను పరిష్కారించాలని అదేశించారు. వైకాపా ప్రభుత్వ ప్రజల ప్రభుత్వ సమస్యలు ఉంటే ఎలాంటి భయం లేకుండా తన దృష్టికి తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ అమానుల్లా, ఈఓఆర్డీ వెంకటరెడ్డి, అయా శాఖల అధికారులు, శ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, సింగిల్ విండో చైర్మన్ వంగాల



నాగేశ్వరరెడ్డి, వైకాపా మండల పట్టణ అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఇలియాస్‌ఖాన్, రాంమోహాన రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, బోయరేవుల సర్పంచ్ పెద్ద స్వామన్న, ఎంపీటీసీలు శంకర్‌నాయక్, చాంద్ బాషా, నసురుద్దీన్, షంషీర్‌అలి, గోవర్ధన్, రఘు స్వామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ముంతల విజయభాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, మాజీ సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, వెల్డర్ ఖాదరవలి, వలి, మోతుకూరు సుధాకర్‌రెడ్డి, అరీఫ్, గోవిందు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు గుమ్మనూరుకు మంత్రి జయరాం రాక..

**చిప్పగిరి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** గడప గడప కార్యక్రమంలో భాగంగా చిప్పగిరి మండలంలోని గుమ్మనూరు, ఖాజీపురం గ్రామాల్లో కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆయన సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ స్వామిలు పాల్గొననున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా తన సొంత గ్రామంలో గడప గడపకు పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించనున్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి మండల కన్వీనర్ నారాయణ, యువ నాయకుడు మారయ్యలు కోరారు.

# “పాఠశాలా .. మురికి కుంటా ..”!

**(మొదటి పేజీ తరువాయి)** ప్రధానంగా గత ఐదేళ్ల క్రితం ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కిందనే మీర్జాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి తారు రోడ్డు నిర్మించారు. అయితే ఆసమయంలో అర్ అండ్‌బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి పాఠశాల వర్షపు నీరు రోడ్డు దాటడానికి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర సమస్య ఏర్పడింది. దీంతో వర్షపు నీరు మొత్తం పాఠశాలలో నిల్వ వుండి విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొలిమిగుండ్ల హైస్కూల్లో ఇటీవలే బిసి పాఠశాలను కూడా విలీనం చేయడంతో 3,4,5 తరగతుల చిన్న పిల్లలు సైతం అక్కడే విద్యనభ్యసిస్తున్నారు. మొత్తం 580మంది విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నారు. గత నాలుగైదేళ్లుగా పాఠశాల ఆవరణం వర్షాకాలం మొత్తం మురికి కుంటగా మారుతున్నా ఇటు విద్యాశాఖ అధికారులు గానీ, అటు పాలకులు గానీ పట్టించుకోక పోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. విద్యకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం చిన్న చిన్న సపమస్యలను కూడా పరిష్కరించక పోవడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గతంలో కొలిమిగుండ్ల మండలానికి మొత్తం కొలిమిగుండ్ల హైస్కూల్ మాత్రమే వుండేది. అసమయంలో ఎ ంతో మంది ఆసమయంలో కొలిమిగుండ్ల ఉన్నతపాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత అధికారులు, రాష్ట్ర ంట స్థాయి అధికారులుగా విధులు నిర్వహించారు. ఇంతటి చరిత్ర కలిగిన కొలిమిగుండ్ల హైస్కూల్ ప్రస్థుతం మురికి కుంటగా మారడం పట్ల పలువురు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## డ్రాప్ ఔట్స్‌ను పాఠశాలలో చేర్పించాలి : జిల్లా కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)** జగనన్న గోరుముద్దకు సంబంధించి తనిఖీ శాతం 41.24% అయిందని, మిగతా మండలాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు అందుకు కృషిచేసి పూర్తిచేసేలా చూడాలన్నారు. అగ్రికల్చర్ ఈ-కేవైసీ కి సంబంధించి ఇప్పటివరకు 1,25,418 మంది రైతులు ఈ-కేవైసీ నమోదు చేయించుకున్నారని, సుమారు 70 శాతం పూర్తి చేశామని వ్యవసాయ శాఖ జెడి కలెక్టర్ కు వివరించారు.అర్జీలకు సంబంధించి 13 రీ ఓపెన్ అయ్యాయన్నారు. వాటిల్లో వ్యవసాయానికి సంబంధించి 3, రెవెన్యూ శాఖ కు సంబంధించి 2, విద్యాశాఖకు సంబంధించిన 2, పంచాయతీ రాజ్ 1, గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి 1, మున్సిపాలిటీ 1, సర్వే 1, సివిల్ సప్లైస్ 1, ఐసిడియస్ 1 వరకు రీ ఓపెన్ అయ్యాయన్నారు. అర్జీని సరైన రీతిలో పరిష్కరించకపోతే రీ ఓపెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎ సంబంధించి 24 గంటల సమయం ఉన్నవి 4 ఉన్నాయని, 48 గంటల సమయం ఉన్నవి 21 అని వాటిని కూడా సరైన సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.

## బదినేహాల్ గ్రామ సర్పంచ్ మృతి

**కౌతాళం, అక్టోబర్10, ప్రభాతవార్త ;** మండలంలోని బదినేహాల్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం గ్రామ సర్పంచ్ రామప్ప హఠాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న శివారెడ్డి తనయుడు బి.రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామప్ప ఆత్మకు శాంతికలగాలని ప్రార్థించారు. బాధితా కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో వైఎస్సార్‌సీపీ కో ఆప్షన్ మెంబర్ మాబుసాబ్ ఉన్నారు.

## ఎంపియుపి పాఠశాల చైర్మన్‌గా మహానందమ్మ

**పత్తికొండ,అక్టోబరు 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పందికోన గ్రామంలో ఎంపియుపి పాఠశాలలో సిపిఐ పార్టీకి చెందిన ముద్దినేని మహానందమ్మ చైర్మన్‌గా ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి హెచ్ఎం నారాయణ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మునిస్వామి,రైతుసంఘం ఉపాధ్యక్షులు పెద్ద ముని, ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు రవి,కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన ముద్దినేని మహానందమ్మను శాలువా,పూలమాలతో సన్మానించారు.

## వినియోగదారులకు పేటీఎం సులభతరం

**కర్నూలు న్యూసిటి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ప్రస్తుత డిజిటల్ యుగంలో ఈచెల్లింపుల కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని పెప్సికో ఇండియా సీనియర్ మార్కెంటింగ్ డైరెక్టర్ ఏనర్జీ హైగ్రేషన్, ఫ్లేవర్స్ నసీబ్‌పురిలు పేర్కొన్నారు. అర్థికసేవలు కంపెనీగా క్యూఆర్ మొబైల్ చెల్లింపుల్లో అగ్రగామి పేటిఎంతో భాగస్వామ్యం చేసుకొని తమ వినియోగదారులకు అత్యంత్య ఉత్సాహపూరితమైన అఫర్లను అందిస్తుందన్నారు. ప్రతి స్ట్రింగ్ 250 మి.మి. పెట్‌బాటిల్ కొనుగోలుతో వినియోగదారులు తమ మొట్టమొదటి పేటిఎం యూపిఐ లావాదేవిలపై రూ.40 క్యాష్‌బ్యాక్ పొందవచ్చని పెప్సికో ఇండియా సీనియర్ మార్కెంటింగ్ డైరెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు చూడని అఫర్లు అందిస్తున్నామన్నారు. పేటిఎంతో చేతులు కలపడడం చాలసంతోషమన్నారు. పేటిఎం, యూటిఐ లావాదేవిలు నిర్వహించిన యేడల స్ట్రింగ్ పేట్‌బాటిల్ ధరలకు రెట్టింపుమొత్తాన్ని క్యాష్‌బ్యాక్ అందిస్తామని తెలిపారు.

## సైన్స్‌ప్రాజెక్టుల తయారీకి ఉపాధ్యాయులకు శిక్షణ అవసరం

**నంద్యాల విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** 30వ జాతీయ బాలల సైన్స్‌కాంగ్రెస్ ప్రాజెక్టుల తయారీకి ఉపాధ్యాయులకు ఈనెల 15న శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. నంద్యాల, డోన్ డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులకు సాయిబాబానగర్‌లో శ్రీశైల పబ్లిక్ స్కూల్ నందు ఈశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య శ్రేయస్సు కోసం అవరణ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్,మోడల్‌స్కూల్, పురపాలక, ఎపీ గురుకుల పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రాజెక్టుల తయారీకి ఒక ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు. శిక్షణాకార్యక్రమాన్ని జిల్లా కో-ఆర్డినేటర్ల సుబ్బారెడ్డి, పినాకపాని, రిసోర్స్‌పర్సన్ శేఖర్, నాగేంద్రకుమార్, సుందర్‌రావులు నిర్వహిస్తారు. విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న సైన్స్‌పరిజ్ఞానాన్ని ఈప్రాజెక్టుల ద్వారా వారికి అవగాహన కల్పించేందుకు ఈశిక్షణ తరగతులు ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.

## అహోబిలం శ్రీ లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్,అక్టోబర్10,ప్రభాతవార్త:** అహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామిని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి సోమవారం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్ దంపతుల షష్టిపూర్తి కార్యక్రమంలో బీసీ ఇందిరా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామానుజన్ ఆలయ ఈవోగా విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రోటోకాల్ వర్తించే భక్తులకు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలుకుతూ స్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించడంతోపాటు సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం కల్పించి పూజలు నిర్వహింపజేస్తున్నరన్నారు. బీసీ ఇందిరారెడ్డి వెంట శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ మహాసభలకు తరలిరండి

**- చలో విజయవాడ జయప్రదం చేయండి**

**బనగానపల్లె, అక్టోబర్10,ప్రభాతవార్త:** సీపీఐ పార్టీ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో నిర్వహింపబడుతున్నాయని ఈ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు,జిల్లా కార్యదర్శి రంగనాయుడులు పిలుపునిచ్చారు.సోమవారం బనగానపల్లె పట్టణంలో జాతీయ మహాసభల గోడపత్రికలను పార్టీ స్థానిక నేతలు శివయ్య,బాలకృష్ణ,సుబ్బారెడ్డి,సంజీవులు,పెద్దమునయ్య,గిరిజన సమాఖ్య నాయకులు కలింగిరి రాముడు తదితరులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నేత రామాంజనేయులు,జిల్లా నేత రంగనాయుడులు మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగడ్డగా పేరు పొందిన విజయవాడ నగరంలో సీపీఐ జాతీయ మహాసభలు జరగనున్నాయని తెలిపారు.ఈ మహాసభలకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలతోపాటు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది కార్యకర్తలు మహాసభలకు రానున్నట్లు తెలిపారు.29రా ష్ట్రాల నుండి పార్టీ నాయకులు అలాగే 30దేశాల నుండి కమ్యూనిస్ట్ యోధులు రానున్నట్లు తెలిపారు.ఈ మహాసభ వేదికగా నూతన రాజకీయ ఒరవడి తీసుకురావాలని ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకుని వచ్చేందుకు మహాసభ వేదిక కానున్నట్లు తెలిపారు.పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరుకానున్నట్లు వారు తెలిపారు.బనగానపల్లె నియోజకవర్గం నుండి కార్మిక,కర్షక,పేద ప్రజలు భారీ సంఖ్యలో మహాసభలకు తరలిరావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐకి చెందిన శివనాగయ్య, విద్యార్థి సంఘం నాయకులు పవన్‌కళ్యాణ్,నాగార్జున,ఇమామ్,కళాకారులు ఎర్రన్న,రమేష్,విజయ్,పెద్దయ్య పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**బనగానపల్లె,అక్టోబర్10,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 14వ తేది శుక్రవారం జిల్లా ఉపాధి కల్పనశాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేయనున్నారని దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.ఉపాధి కల్పనశాఖ అధికారులు సోమవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలుసుకుని పలు వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ 14వ తేది ఉదయం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా మొదలవుతుందని తెలిపారు.ఈ జాబ్‌మేళాలో 23 బహుళజాతి కంపెనీలు పాల్గొనున్నయన్నారు.నిరుద్యోగ యువతీయువకులు 10వ తరగతి,ఇంటర్,ఐటీఐ,డిప్లొమా, బీటెక్,పీజీ తదితర కోర్సులు పూర్తిచేసిన 18 నుండి 35సంవత్సరాల వయస్సు కలిగినవారు అర్హులని ఆయన తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు వారి విద్యార్హత పత్రాలు జిరాక్స్‌కాపీలు,ఆధార్ కార్డు,రెండు ఫోటోలు తీసుకురావాలని తెలియజేశారు.మరిన్ని వివరాలకు జాబ్‌మేళా నిర్వాహకులను సంప్రదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు.

## కర్ణాటక మద్యం తరలిస్తే కేసులు నమోదు చేస్తాం

**కౌతాళం, అక్టోబర్10, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఐదు మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ఉరుకుంద గ్రామానికి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఉరుకుంద గ్రామానికి చెందిన గొంగళి పెద్ద ఈరన్న, వెంకటేష్‌లను గ్రామశివారులోని ఎల్లెల్సీ కాలువ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద ఉన్న 8 బాక్సులు (768 టెట్రా ప్యాకెట్లు), ఒక మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని సరఫరా చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చండి..

**: జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ కి గ్రామ సర్పంచ్ గ్రామస్థులు విజ్ఞప్తి...**

**కర్నూలు క్రైమ్,అక్టోబర్,10,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని ఈ.తాండ్రపాడు గ్రామసభ తీర్మానం మేరకు ప్రజల అవసరాల దృష్ట్యా కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్‌లో పరిధిలో ఉన్న ఈ తాండ్రపాడు గ్రామాన్ని కర్నూలు టూ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోకి మార్చలని కర్నూలు మండలం ఈ.తాం డ్రపాడు గ్రామస్థులు గ్రామ సర్పంచ్ ఎస్ బాలపీర జిల్లా ఎస్పీకి పోలీసు కార్యాలయంలో విజ్ఞప్తి చశారు.ఈ తాండ్రపాడు కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలో ఉందని.. కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ వెళ్ళాలంటే దూరం ఎక్కువగా ఉండడంవల్ల ఇబ్బందులు పడుతున్నారని ఎస్పీ కి విన్నవించుకున్నారు.

## పాముకాటును నిర్లక్ష్యం చేయొద్దు

**ఆదోనిటౌన్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** పాముకాటును నిర్లక్ష్యం చేయొద్దని ఆదిత్యనర్సింగ్ ఆస్పత్రి ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు ఆదిత్యకుమార్ సూచించారు. ఈ మేరకు గత వారంలో గొనెగొండ్ల మండలం బైలుప్పల గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలుడు శ్రీనివాసులు పాముకాటుకు గురయ్యాడు. వెంటనే వారి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకురావడంతో నిర్లక్ష్యం చేయకుండా చికిత్స అందించినట్లు తెలిపారు. ఎవరైనా గానీ పాముకాటుకు గురైతే మూఢనమ్మకాలను పాటించరాదన్నారు. పసురు తాపించడం, అంత్రాలు, తంతాలు కట్టడం ఇలాంటివి చేయరాదన్నారు. వెంటనే సరైన వైద్యుడిని సంప్రదించి చికిత్సలు చేయించాలన్నారు.ఆబాలుడి ప్రాణాలు కాపాడినందుకు తల్లిదండ్రులు డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హొళగుంద పిఎస్ కానిస్టేబుల్‌కు ప్రశ్నాపత్రం

**హొళగుంద,అక్టోబరు 10,ప్రభాతవార్త :** హొళగుంద పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి పెద్దన్న (పిసి-3458)ను వీక్లీ బెస్ట్ ఫర్ఫార్మెన్స్‌కు ఎంపిక చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపిఎస్ చేతుల మీదుగా సోమవారం ప్రశంసపత్రం అందచేసి అభినందించారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసర గ్రామాలైన నెరణికి తాండ,నెరణికి, కొత్తపేట గ్రామాల్లో నాటుసారా కట్టడికి సంబంధించి సుమారు 3వేల లీటర్ల నాటుసారా బెల్లం ఊటను,నాటుసారా బట్టీలను ధ్వంసం చేయడం,విధుల పట్ల అంకితభావం,నిబద్ధతతో చేసిన కృషికి కానిస్టేబుల్ పి పెద్దన్నను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అభినందించారు. పోలీస్ సిబ్బందిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఇలాంటి అవార్డులను అందచేయడం చాలా సంతోషంగా ఉందని వీక్లీ బెస్ట్ ఫర్ఫార్మెన్స్ ప్రశంసపత్రం అందుకున్న కానిస్టేబుల్ పి పెద్దన్న జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటు నమోదు కార్యక్రమం

**నందికొట్కూరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త:** పట్టణంలోని పటేల్ సెంటర్ కూడలీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ పట్టబద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని డాక్టర్ కాకరవాడ చిన్న వెంటస్వామి ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పట్టబద్రులు ఓటు నమోదు చేసుకోవాలని దాని కొరకు నిరుద్యోగ యువకులు వారి యొక్క ఓటు నమోదు కార్యక్రకమాన్ని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా నమోదు చేసేటువంటి కార్యక్రమాలను చేపట్టిందని దీనిని ప్రతి ఒక్క పట్టాభద్రుడు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని నిరుద్యోగులను మోసం చేస్తు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడ ఇవ్వలేదన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, అన్ని వ్యవస్థలను నిర్వీర్య, ఏ సామాజిక వర్గాన్ని వదలకుండా మోసం చేస్తున్న విషయాన్ని వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రాబోయే పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్‌నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షుడు బాస్కర్‌రెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు ముర్తుజావలి,, లీగల్‌సెల్ నాయకులు జాకీర్‌హుశ్సేన్, బీసి సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్,తెలుగుయువత అధ్యక్షుడు ప్రభుకుమార్, కళాకర్, సతీష్ పాల్గొన్నారు.

## విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న ప్రభుత్వం

**కర్నూలు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు పేర్కొన్నారు. ఈసందర్భంగా కార్యదర్శి అబ్దులాల్ల మాట్లాడుతూ కళాశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తునా న్న ఇంతవరకు ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని దీంతో ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని వారన్నారు. రాష్ట్రంలో కర్నూలు జిల్లా అక్షరాస్యత శాతం పెంచేందుకు కృషిచేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యను పెంచేందుకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గొప్పలు చెప్పుకుంటుంది కానీ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తే ఇంతవరకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా ఏరకంగా విద్యార్థులు చదువుకుంటారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువులకు దూరం కాకుండా వెంటనే వారికి పాఠ్యపుస్తకాలు అ ందించి ఉన్నత విద్యను ప్రోత్సహించేలా కృషిచేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిటి కార్యదర్శి సాయి ఉదయ్, సిటి నాయకులు అబుబక్కర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ సీనియర్ నేత నాగటి నారాయణ మృతి విద్యారంగానికి తీరనిలోటు

**ఆలూరు,అక్టోబరు 10,ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లాల యూటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగటి నారాయణ మృతి విద్యారంగానికి తీరనిలోటని యుటిఎఫ్ సీనియర్ నేత మురళీ,కాశీమ్, సురేష్‌బాబు,బసవరాజులు అన్నారు. సోమవారం స్థానిక డిపిఎపి పాఠశాలలో ఆయన మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఆయన ఎన్నో పోరాటాలు చేసి పరిష్కరించారన్నారు. ఈ సమావేశంలో నాయకులు షేక్షారావు,మధు, చంద్ర,మంగయ్య,గోవింద్,ఉరుకుందు,ఇమాం వలి,గోవిందప్ప పాల్గొన్నారు.

## వామ్మో వానలే వానలు-బెంబేలు ఎత్తుతున్న రైతులు

**కోవెలకుంట్ల,అక్టోబరు 9,ప్రభాతవార్త :** ఎడతెరపి లేకుండా రోజులు వానలే వానలు కురుస్తుండటము ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలన్నీ రంగు మారడమే కాకుండా కొన్ని పంటలు వర్షాల దెబ్బకు కల్లకప్పు వేసి పూర్తిగా దెబ్బతిన్నాయి.జిల్లా వ్యాప్తంగా వరుసగా గత 10 రోజుల నుండి రోజులు సాయంత్రమా లేక, ఉదయమా, చివరికు రాత్రి సయమంలోనా ఏదో ఒక టైమ్‌లో నిత్యము వానలు పడుతునే ఉన్నాయి.దీనితో రైతులు వామ్మో వానలు అంటు బెంబేలు ఎతు స్థాయికి చేరుకున్నారు.ముఖ్యంగా కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిన్‌లోని సంజామల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, అవుకు కోవెలకుంట్ల కొలిమిగుండ్ల మండలాలు ఉన్నాయి. ఇక్కడ నిత్యము వర్షాలు కురుస్తున్నాయి.దీనితో ఖరీఫ్ పంటు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని అమడాల, వెలగటూరు. బిజినవేములు చిన్నకొప్పెర్ల, పెద్దకొప్పెర్ల వల్లంపాడు లింగాల గ్రామాల్లో అదికంగా సన్‌ఫ్లవర్ పంటను సాగు చేశారు. అయితే పంట చేతికి వచ్చే సమయంలో గత 10 రోజుల నుండి వానలే వానలు పడుతుండటము సన్ ఫ్లవర్ పంటల పూర్తి రంగు మారి నల్లగా మారి పూర్తిగా దెబ్బతిన్నది.దీనితో పంటలను సాగు చేసిన రైతులు ఇదెక్కడి వానలు అంటు బెంబేలు ఎత్తుచున్నారు.దీనికి తోడు మొక్క జొన్న, జొన్న ఇతర పంటలు కూడా నేటికి నీటిలోనే మగ్గుతున్నాయి. మొత్తం మీద వానలో అంటు మొఖము వాసి పోయిన రైతులకు వామ్మో వానలు అనే స్థితికి రావడము జరిగింది.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**- ఈఎస్ఐ కార్డుతో 5 రకాల ప్రయోజనాలు**

**నంద్యాల క్రైం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా ఎన్నుకుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి అధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలితో కలిసి ఈఎస్ఐ కార్డులను పంపిణి చేశారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనారోగ్యంతో బాధపడుతూ చేతిలో డబ్బులేక ఇబ్బందులు పడుతున్నవారికి ఈఎస్ఐ కార్డు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈఎస్ఐ కార్డు ద్వారా 5 రకాల దీర్ఘకాలిక అనారోగ్య ప్రమాదభీమా, వైద్య ప్రయోజనం వంటి వైద్యసేవలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత ్వం కట్టుబడి ఉందని చెప్పారు. కార్య క్రమంలో రాష్ట్ర దృశ్య కలల డైరెక్టర్ సునీత అమృతరాజు, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ డిప్యూటి కమిషనర్ వెంకటదాసు, కౌన్సిలర్లు, పాండు, పార్థుడు, మాజీ కౌన్సిలరు జాకీర్, కైప గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ

**- ఎంపీపీ సంజీవరెడ్డి**

**బండిఆత్మకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి అన్నారు. సోమవారం బండిఆత్మకూరులో ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన తనిఖీచేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యసేవల కోసం లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నాయని ప్రైవేట్ అసుపత్రులకు దీటుగా అత్యాధునిక వైద్యపరికరాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు పరికరాలు అందిస్తున్నాయని మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో ఈబృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యసిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాధమి ఆరోగ్యకేంద్ర వైద్యులు డా.శ్రీనివాస్, ఆశావర్కర్లు, సిహెచ్ఓ ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ చలానాలను కట్టి సహకరించాలి-డిఎస్పీ

**వెల్దుర్తి,అక్టోబర్10,ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న ఈ చలానాలను కట్టి పోలీసులకు సహకరించాలని పత్తికొండ డిఎస్పీ శ్రీనవాసులు మోటర్ వాహన యజమానులతో అన్నారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు.నేరాల వివరాలను సిఐ యుగంధర్,ఎస్సై రామమోహన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్‌కౌశల్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేస్తున్నామన్నారు.మీకు ప్రయాణాలలో ఇబ్బందులు లేకుండా మీ చలానాల ఫైన్‌లు ఏపి ఈ చలాన్ యాప్ ద్వారా తనిఖీ చేసుకొని పెండింగ్ చలానాలను ఆన్‌లైన్ యాప్ ద్వార చెల్లించి తగిన రశీదు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి ఎస్సై రామమోహన్‌రెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న చలానాలను వాహనదారులతో కట్టించారు.పెండింగ్‌లో ఉన్నను వాహనాలు అలాగే నడిపితే వాహనాల తనిఖీ సమయంలో సీజ్ చేస్తామన్నారు.

## ‘పందుల బారి నుండి రక్షించండి .. రైతుల మొర ..’

**కొలిమిగుండ్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో పందుల బెడద తీవ్రంగా మారిందని, పందుల బారి నుండి తమ పంటలను, తమను రక్షించాలంటూ రైతులు అధికారులకు మొర పెట్టుకున్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వారు తహశీల్దార్ అల్‌ఫ్రైడ్‌కు రైతులు పెద్ద ఎత్తున వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్బరాజును కలిసి గ్రామ పరిసరాల్లోని పంటలను పందులు నాశనం చేస్తున్నాయని, పందులను నిర్మూలించాలంటూ విన్నవించారు. గ్రామంలో విచ్చలవిడిగా తిరగడంతో పాటు, గ్రామ పరిసరాల్లోని పంట పొలాలను నాశనం చేస్తున్నాయని, దీంతో తీవ్రంగా నష్ట పోతున్నామని వారు వివరించారు. కార్యక్రమంలో రైతులు గూలి రాఘవరెడ్డి, మనోహరెడ్డి, మల్లికార్జున, కుమ్మరి చిన్నదస్తగిరి, శేఖర్, మార్కె నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

**ఆలూరు,అక్టోబరు 10,ప్రభాతవార్త :** కోడుమూరు ఆంధ్రజ్యోతి విలేకరి నాగరాజుపై దాడికి పాల్పడి దుర్భాషలాడిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఏపియుడబ్ల్యుజె జిల్లా సహాయ కార్యదర్శి శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే విలేకర్లపై ఇలా కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. జిల్లా ఎస్పి ఈ విషయంపై విచారణ జరిపి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబు ్ల్యజె నాయకులు సోమన్న,క్రిష్ణ,డానియేలు,వీరభద్రి,కాకి వీరేష్, నాగరాజు,రాము తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవనకొండ,అక్టోబరు 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెలమకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కార్యకర్త లోకేష్ భార్య నీలమ్మ కిడ్నీ వ్యాధితో అనారోగ్యానికి గురై సోమవారం మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న జడ్‌పిటిసి రామకృష్ణ మృతురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు,గుమ్మనూరు నారాయణస్వామిల ఆదేశాల మేరకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. వైసిపి కార్యకర్త లోకేష్ కుటుంబానికి అన్నివిధాల అండగా నిలుస్తామని జడ్‌పిటిసి కిట్టు భరోసా ఇచ్చారు.

## డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ విధానంపై శిక్షణ

**దేవనకొండ,అక్టోబరు 10,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వ నూతన విద్యావిధానంలో భాగంగా రాయలసీమ యూనివర్సిటీ అనుబంధమైన దేవనకొండలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నవంబరు 7వ తేదీ వరకు లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టం వాటికి సంబంధించి కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు మరియు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం రెండవ సెమిస్టర్ మరియు 4వ సెమిస్టర్ విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్నట్లు కరస్పాండెంట్ కె లక్ష్మణస్వామి సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవనకొండ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ హాజరై ప్రసంగించారు. ప్రతిఒక్క విద్యార్థి మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ లక్ష్మణస్వామి మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించి మేధావులుగా తీర్చిదిద్దేందుకు తమ కళాశాల కృషి చేస్తుందన్నారు. సెమిస్టర్ కార్యక్రమానికి 110మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్ సత్యదివాకర్, ప్రిన్సిపల్ నరేష్‌కుమార్,కంప్యూటర్ ఫ్యాకల్టీ షబీర్ అహ్మద్,జువాలజీ ఫ్యాకల్టీ ఎస్ఎండి భాష,ఫిజిక్స్ ఫ్యాకల్టీ నాగరాజు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ కుమారి అనిత మరియు కుమారి ఉష పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఈచలానాలను చెల్లించాలి

**హొళగుంద,అక్టోబరు 10,ప్రభాతవార్త :** వాహనాలపై పెండింగ్ ఉన్న ఈచలానాలను వెంటనే చెల్లించాలని ఎస్ఐ అబ్దుల్ జహీర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హొళగుంద మండలంలోని ప్రజలకు తెలియజేయడం ఏమనగా మీ వాహనాలపై ఈచలానాలు పెండింగ్‌లో ఉండే అవకాశం ఉందని కావున వెంటనే వాటిని మీకు దగ్గరలో ఉన్న మీసేవా సెంటర్‌లో కానీ,ఫోన్‌పే ద్వార కానీ కట్టి మీ వాహనంపై వున్న చలానాను క్లియర్ చేసుకోవాలని కోరారు. లేదా పోలీసులు ఎప్పుడైనా ఆపి తనిఖీ చేస్తే వాహనాన్ని సీజ్ చేసే అవకాశం ఉందని కావున వెంటనే ఈ చలానాలు క్లియర్ చేసుకుని పోలీసులకు సహకరించాలన్నారు.

## కోడుమూరు ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

**ఆస్పరి,అక్టోబరు 10,ప్రభాతవార్త :** కోడుమూరు ఆంధ్రజ్యోతి విలేకరి నాగరాజుపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఏపియుడబ్ల్యుజెజిల్లా కార్యవర్గ సభ్యులు నాగన్న,మండల నాయకులు శ్రీనివాసులు,మురళి,శివకేశవలు డిమాండ్ చేశారు. సోమవారం ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండల కేంద్రమైన ఆస్పరిలో తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించి చట్టాన్ని కాపాడాల్సిన ఎస్ఐ ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న విలేకర్లపై అసభ్యకరంగా మాట్లాడి దాడులు చేయడం సమంజసం కాదన్నారు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం తక్షణమే అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ‘ప్రమాద సమయంలో ప్రథమ చికిత్సే ప్రధానం’

**అల్ట్రాటెక్(కొలిమిగుండ్ల), అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ సిమెంట్ ఉత్పత్తి కంపనీ అల్ట్రాటెక్ పరిశ్రమ ఆవరణంలో గనుల భద్రతా వారోత్సవాల్లో బాగంగా ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్‌హెడ్ శివరాజ్‌వరదరాజన్, మైన్స్ హెడ్ నాగిసిద్ధార్థరెడ్డి, డాక్టర్లు సేనారెడ్డి, స్వప్న, స్వర్ణ తదితరులు మాట్లాడుతూ ప్రమాద సమయంలో ప్రథమ చికిత్సే ప్రధానమని పెర్కొన్నారు. ప్రథమ చికిత్స ప్రాణ నష్టాన్ని సైతం నివారిస్తుందని, ప్రథమ చికిత్సపై ప్రతి కార్మికుడు తప్పక అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రథమ చికిత్స యొక్క ప్రాధాన్యతను, ఆవశ్యకతను కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ బళ్లారి రీజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## భవిత కేంద్రంలో దివ్యాంగుల సమస్యలపై ఆరా..

**నందికొట్కూరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త:** పట్టణంలోని దివ్యాంగుల భవిత కేంద్రంలో సోమవారం వరల్డ్ మెంటల్ హెల్త్ డే సంధర్బంగా విలేజ్ లీగల్ కేర్ సపోర్ట్ సెంటర్ వారు కేంద్రాన్ని సంధర్శించారు. ఈ సంధర్బంగా వారు దివ్యాంగులైన చిన్నారులకు ఏమైన సమస్యలు ఉన్నాయా, వారికి కేంద్రంలో అంధిస్తున్న ఆహారం( మిడ్ డే మీల్స్) గురించి ప్యానల్ న్యాయవాది కె.చిన్నస్వామిరెడ్డి అడిగి తెలుసుకున్నారు.చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలని, ఏమైన సమస్యలు ఉంటే తెలపాలని వాటిని సంభంధిత అధికారుల దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలెంటరీ బొల్లెద్దుల చిన్నరాజు, ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామి, ఉపాధ్యాయురాలు విజయకుమారి, చిన్నారులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలానాలను క్లియర్ చేసుకోండి

**- తుగ్గలి,జొన్నగిరి ఎస్ఐలు మల్లికార్జున,రామాంజనేయులు**

**తుగ్గలి,అక్టోబరు 10,ప్రభాతవార్త :** వాహనదారులు పెండింగ్‌లో ఉన్న పోలీస్ ఈచలానాలు వెంటనే మీసేవా ద్వార కాని,గూగుల్‌పే,ఫోన్‌పే ద్వార కట్టి క్లియర్ చేసుకోవాలని తుగ్గలి,జొన్నగిరి ఎస్ఐలు మల్లికార్జున,రామాంజనేయులు వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు విలేకర్లతో మాట్లాడుతూ వాహనదారులు పెండింగ్‌లో ఉన్న చలానాలను క్లియర్ చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న చలానాలు కొంతమందితో కట్టించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న చలానాలు కట్టడం విషయంలో చాలామంది వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎవరైతే చలానాలు చెల్లించకుండ రోడ్లపై తిరుగుతారో వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న చలానాలు వెంటనే చెల్లించాలని వాహనదారులకు ఎస్ఐలు సూచించారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ఆలూరు,అక్టోబరు 10,ప్రభాతవార్త :** ఈ నెల 30,31వ తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జ్యోతిబసు భవనంలో ఆలూరు,హొలహర్వి,చిప్పగిరి మండలాల సిఐటియు నాయకులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తూ బానిసలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల సాధనకై ప్రణాళికను,భవిష్యత్తు కార్యచరణ రూపొందించడానికి ఈ నెల 30,31తేదీల్లో ఎమ్మిగనూరులో జరుగు జిల్లా మహాసభల్లో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,మండల కార్యదర్శి షాకీర్,క్రిష్ణ,తిమ్మప్ప, కార్మికులు అన్నమ్మ, జయశ్రీ,భారతి,ఎల్లప్ప,తిమ్మప్ప,హొలహర్వి,చిప్పగిరి,ఆలూరు నుండి అంగన్‌వాడి,ఆశా,స్వచ్ఛభారత్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## గుంతలుగా ఉన్న రోడ్లను నూతన నిర్మాణం చేపట్టాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** జిల్లావ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారిన రోడ్లకు నూతన నిర్మాణానికై నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షులు బి మహేంద్రబాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో స్పందనలో కలెక్టర్ కోటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా రోడ్లు గుంతలు గుంతలుగా ఉండడం వల్ల ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు రోడ్డుపై ప్రయాణించాల్సి వస్తోందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్ల చినుకుపడితే చెరువుకుంటలుగా దర్శనమించడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నారన్నారు. గత నెలరోజుల నుంచి కురుస్తున్న అకాలవర్షాల వల్ల కోడుమూరు నుండి ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు నుంచి కోసి, ఆదోని నుండి హొళగుంద వెళ్లె రహదారి విపరీతంగా గుంతలు ఉండడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే నూతన రహదారుల నిరా ్మణాలు చేపట్టాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే, ఎంపీలను తిరగనివ్వబోమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు రవితేజ, నగర కార్యదర్శి రమణ కుమార్‌లు పాల్గొన్నారు.

## జనసేవాదల్ కవాతులో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయండి




**ఆదోనిలీగల్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** అక్టోబర్ 14వ తేదీన విజయవాడలో జరిగే సీపీఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా జరిగేల జనసేవాదల్ కవాతులో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములుగౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం ఎన్జీవోస్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ ఆదోని డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీరాములుగౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 14వ తేదీన విజయవాడ మహానగరంలో లక్ష మంది విద్యార్థులు యువకులు మహిళలు కార్మికులతో జనసేవాదళ్ రెడ్ షర్ట్ కవాతు నిర్వహించి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు కర్నూలు జిల్లా నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.విజేంద్ర, షాబీర్‌బాషా, దస్తగిరి, లక్ష్మినారాయణ, వీరేష , ప్రవీణ్, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున, శివ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించే వారినే గెలిపిద్దాం



టీచర్ ఎమ్మెల్సీ నమోదు పత్రాలను విడుదల చేస్తున్న ఎంటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

**ఆదోనిటౌన్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే వారినే గెలిపిద్దామని ఎంటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో టీచర్ ఎమ్మెల్సీ నమోదు పత్రాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఈ విషయంలో విశేష కృషి చేసే వారినే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత గల మున్సిపల్ ఉపాధ్యాయులందరూ ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నవంబర్ 7వ తేదీలోగా ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల, పార్థసారథి, రామయ్య, సువేదా, రాధ, శ్వేతాభాయి, పరిమళ, అపర్ణ, సువర్ణ, విజయ్‌కుమార్ తెలిపారు.

## అర్హులైన పేదలకు 3 ఎకరాల భూమి ఇవ్వాలి

### -8వ విడత భూ పంపిణి చేపట్టాలి



రౌండ్‌టెబుల్ సమావేశంలో వివిధ పార్టీ నాయకులు

**నంద్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు మూడు ఎకరాల భూమి పంపిణి చేపట్టాలని అన్యాక్రాంతమైన భూములను పేదలకు ఇవ్వాలని దున్నేవాడిదే భూమి అనేనినాదంతో కార్యక్రమం చేపట్టాలని వక్తలు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో భూ సమస్యపై రౌండ్ టేబుల్‌సమావేశం ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్‌కుమార్, రాయలసీమ సాగునీటి సమితి కన్వీనర్ బొజ్జాదశరధరామిరెడ్డి, వైసీపీ నాయకులు అమృత్‌రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు కోటేష్, లక్ష్మణ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మలా, అడ్వకేట్ బాలస్వామి, సిఐటియు కార్యదర్శి నాగరాజు, కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సద్దాం ఉశేన్, పుల్లాల నరసింహులు, రామచంద్రుడు, అబ్దుల్ సలాం, శివ, నిరంజన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారుల మాట్లాడుతూ 1973లో భూ సంస్కరణ చట్టం తీసుకువచ్చి కమ్యూనిస్టు పార్టీల అధికారంలో ఉన్న పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో మాత్రమే భూ పంపిణి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పేదలకు పంపిణి చేసిన భూవులను అభివృద్ధి పేరుతో నష్టపరిహారం చెల్లించకుండా పాలకులు లాక్కుంటున్నారని అరోపించారు. ప్రతిపేద కుటుంబానికి మూడు ఎకరాల భూమి పంపిని చేయాలని కుటుంబానికి 5 సెంట్ల స్థలం ఇచ్చి రూ.5 లక్షలతో ఇళ్లు నిర్మించాలని రైతుల భూములు తీసుకున్న సందర్భంగా మార్కెట్‌రేటు నాలుగు రెట్ల అధికంగా చెల్లించాలని డిమాండ్ చేశారుత. హైవే రోడ్డు విస్తరణ పేరుతో సేకరిస్తున్న భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, కుందూ వెడల్పుతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2013 భూ సేకరణ చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పేదలపక్షాన ఉండాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలని, నిత్యావసవర సరుకులు తగ్గించాలని, పెట్రోల్, డిజీల్, గ్యాస్ తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హైమావతీ ఈశ్వరమ్మ, స్వాములు, బాలయ్య, ఓబులేసు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు... ధైర్యంగా ఉండాలి

### - పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



జగన్‌మోహన్‌రెడ్డిని పరామర్శిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే

**వెల్దుర్తి, అక్టోబర్10, ప్రభాతవార్త :** అధైర్యపడొద్దు ధైర్యంగా ఉండాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బింగిదొడ్డి వైకాపా నాయకులు జగన్‌మోహన్‌రెడ్డితో అన్నారు. కర్నూలు నగరంలోని మెడికవర్ వైద్యశాలలో ఆయన గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించు కున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి సోమవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యపరి స్థితిని వైద్యులను అడిగి ఆమె తెలుసుకు న్నారు. త్వరగా కోలుకోవాలని ఆ భ గవంతున్ని కోరుకుంటున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులను అప్యాయంగా పలకరించి ఏ సమస్య వచ్చిన తనకు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే శ్రీదేవి సూచించారు.

## దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు

### :- వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంత దేవి, విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘు



వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంత దేవి, విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘు

**తుగ్గలి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, కులమతాలకు అతీతంగా పేద, ధనిక విభేదాలు లేకుండ అన్ని వర్గాల ప్రజలకు మునుపెన్నడూ లేనివిధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంత దేవి, విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కొరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వ రాబడి తగ్గినా ప్రజలకు ఏ పథకం ఆపలేదన్నారు. గతంలో సంక్షేమ పథకాలను ఎదురుచూసే పరిస్థితి ఉండేదని నేడు అర్హులందరికి సహాయం అందాలని ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని, పతికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించేలా చర్యలు తీసుకున్నారని వారన్నారు. ప్రతిపక్ష పార్టీలు మాత్రం అభివృద్ధిని ఎలాగైనా అడ్డుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారని వారు విమరి ్శంచారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ; సీఐ



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసనాయక్

**ఆదోనిటౌన్, అక్టోబర్10, ప్రభాతవార్త ;** పట్టణంలో దొంగతనం కేసులు ఎక్కువ తున్నాయని, దొంగతనం జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవడం జరి గిందని టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయ న విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనం జరిగే అవకాశాలు ఉండవని చెప్పారు. వ్యాపార దుకాణాల వద్ద వ్యాపారస్థులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే ప్రజలు కూడా ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. ఎవరైనా మీమీ ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుతూ ఉంటే అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. అలాగే ప్రజలు ఇంటికి తాళాలు వేసి ఇతర వేరే ఊరికి వెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆ కాలనీల్లో రాత్రివేళల్లో పోలీసులు గస్తీ తిరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల వద్ద అధికంగా నగదు, బంగారం ఉండినట్లయితే బ్యాంకుల్లో పెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని పోలీసు సేవ లను వినియోగించుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు దొంగతనం కేసులను చేధించి సొమ్మును రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని, దొంగతనాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఈచలానాలను చెల్లించి పోలీసులకు సహకరించండి : సిఐ ఈశ్వరయ్య



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ ఈశ్వరయ్య

**ఆలూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త**
ఈచలానాలను వెంటనే చెల్లించి పోలీసులకు సహకరించాలని ఆలూరు సిఐ ఈశ్వరయ్య అన్నారు. సోమవారం ఆలూరు సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, హలహర్వి, చిప్పగిరి, హొళగుంద, ఆస్పరి మండలాల్లో ఉండే వాహనదారులు తమ వాహనాలపై పోలీసులు వేసిన ఈ చలానాలను వెంటనే చెల్లించాలన్నా రు. హొళగుంద మండలానికి సంబంధించిన వాహనాలు అధిక సంఖ్యలో ఈ చలానాలు పెండింగ్‌లో ఉన్నాయని కావున ఈ చలానా పెండింగ్‌లో ఉన్న వారు వెంటనే తమకు దగ్గరలో ఉన్న మీసేవా సెంటర్‌లో కానీ, ఫోన్‌పే ద్వార నగదును కట్టి తమ వాహనాలపై ఉన్న చలానాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమాచారం తర్వాత కూడ ఈచలానాలు పెండింగ్‌లో ఉన్న యడల పోలీసులు వాహనాలను ఎప్పుడైనా ఆపి తనిఖీ చేసి వాటిని సీజ్ చేసే అవకాశం ఉందని అందుకే వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని, మరియు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామానుజులు, విజయ్‌కుమార్, అబ్దుల్ జహీర్, మల్లికార్జునలు పాల్గొన్నారు.

## స్పందనలో గజ్జహళ్లి పాఠశాలకు ఆటస్థలం కేటాయించాలని డిమాండ్

**హొళగుంద, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఆటస్థలం కేటాయించాలని టిఎన్ఎస్ఎఫ్ తాలుక సభ్యుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం టిఎన్ఎస్ఎఫ్ తాలుక సభ్యుడు వెంకటేష్, మండల కార్యదర్శి మల్లికార్జున, మండల అధ్యక్షుడు నాగరాజు, సహాయ కార్యదర్శి సురేష్‌శెట్టిలు స్పందనలో డిప్యూటీ తహశీల్దార్ దీప, ఎంపిడిఓ దాసునాయక్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన నాడు-నేడు పనుల్లో భాగంగా పాఠశాలకు 12గదులు మంజూరయ్యాయని అయితే విద్యార్థులు క్రీడకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు అదనంగా పాఠశాల స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో దాదాపు 600మంది విద్యార్థులు ఉండగా వారు ప్రేయర్ చేయడానికి కూడ స్థలం లేకపోవడం చాలా దారుణమన్నారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాలకు ఆటస్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పోతులింగ, శివ శంకర్, నవీన్, మురారి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలపై పెండింగ్ ఉన్న చలానాలు చెల్లించాలి

**ఆస్పరి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** వాహనాలపై పెండింగ్‌లో ఉన్న ఈచలానాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వరప్రసాద్ హెచ్చరించారు. సోమవారం ఆస్పరిలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తరచుగా ఈ చలానా పెండింగ్ ఉన్న వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. మూడు కంటే ఎక్కువ ఈ చలానాలు పెండింగ్ ఉన్న వాహనదారులు వారి ఫోన్ నంబర్లకు మెసేజ్ వస్తుందని అది చూసుకుని వెంటనే పేటిఎం, మీసేవ, ఫోన్ పే ద్వార ఆన్‌లైన్‌లో జరిమానా చెల్లించాలని సూచించారు. మీ వాహనాలపైన ఈ చలానాలు పెండింగ్‌లో ఉంటే మీ వాహనంను సీజ్ చేస్తామని, చలానాలను వసూలు చేయు సందర్భంలో వాహనదారులు పోలీస్ వారికి సహకరించాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికం



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న జర్నలిస్టులు

**పత్తికొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త :** జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికమని జర్నలిస్టు సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కోడుమూరులో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నాగరాజుపై కోడుమూరు ఎస్ఐ దుర్భాషలాడడమే కాకుండ చొక్కా పట్టుకుని దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో జర్నలిస్టులు తహశీల్దార్ విష్ణుప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కోడుమూరు పోలీస్‌స్టేషన్‌లో జరుగుతున్న అవినీతి వార్తలను రాసినందుకు అవి మనసులో పెట్టుకుని ఇలా చేయడం దుర్మార్గమని ఖండించారు. కనుక ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులు గోపాల్, లక్ష్మినారాయణ, ఇర్ఫాన్ భాష, గిడ్డయ్య, రాముడు, రామాంజనే యులు, రాజగోపాల్, షేక్షావలి, సురేష్, రంగడు, ఉస్మాన్, రంగన్న, మధు, కాశీనాథ్ పాల్గొన్నారు.

## సబ్సీడీ శనగలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఏఓ జయలక్ష్మి

**చిప్పగిరి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలో ఉన్న 16గ్రామాల రైతులు ప్రభుత్వం సబ్సీడీపై ఇచ్చే పప్పుశనగలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారిణి జయలక్ష్మి రైతులకు సూచించారు. సోమవారం నగరడోన, బెల్డోన రైతుభరోసా కేంద్రాల్లో సబ్సీడీ శనగలు నమోదు జరుగుతుందా..లేదా..?అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం నుంచి రైతుభరోసా కేంద్రాల్లో రైతుల పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. క్వింటాల్ ధర రూ.6450లు ఉండగా ఇందులో 25శాతం సబ్సీడీ పోను రైతులు రూ.4,842లు చెల్లించాల్సి ఉందన్నారు. సబ్సీడీ విత్తనాలు దుర్వినియోగం కాకుండ వ్యవసాయ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. ఈక్రాప్‌లో పంటనమోదు కాకపోతే సంబంధిత రైతు నుంచి సబ్సీడీని రికవరీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రాకేష్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు సంపదనిస్తున్న బిజెపిని తరిమికొడదాం

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కేవలం మతోన్మాదంతో కార్పొరేట్ శక్తులకు దేశసంపదను అమ్ముతూ దేశాన్ని అధోగతిపాలు చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్‌లు పేర్కొన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో ఈనెల 14 నుంచి 18 వరకు 24వ జాతీయ మహాసభల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లను సిద్ధం చేశారు. బారీ ర్యాలీ, బహిరంగసభకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ ప్రజాసంఘాలు విద్యార్థి యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పేర్కొన్నారు. దేశసంపదలమ్ముతూ దేశాన్ని అధోగతి చేయడాన్ని వ్యతిరేకిస్తు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని రాజకీయంగా ముందుకుసాగి బిజెపిని తరిమికొట్టేందుకు కృషిచేయాలని వారు కోరారు. జాతీయ మహాసభలకు వామపక్షపార్టీ జాతీయ నాయకులు రాజా, సురవరం సుదాకర్‌రెడ్డి, నారాయణలు పాల్గొంటారు. ఈనెల 13న నంద్యాల జిల్లా నుంచి ప్రత్యేక రైలును విజయవాడకు 9 గంటలకు అందుబాటులో ఉందని అందరు హాజరుకావాలని వారు కోరారు. కార్యక్రమంలో ధనుంజయుడు, నాగరాముడు, సుబ్బరాయుడు, సోమన్న, శ్రీనివాసులు, సురేష్, కరీమ్‌బాష, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీజవాన్ అంత్యక్రియలు



**మహానంది, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆర్మీజవాన్ మహేష్ (28) అంత్య క్రియలు సోమవారం ముగిశాయి. ఆర్మీజవాన్ స్వగ్రామం ఆర్ఎస్ గాజులపల్లెలో ఆర్మీఅధికారుల లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జవాన్ అంతిమయాత్రకు బంధువులు, స్థానికులు అధికారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐ మురలీకృష్ణ, ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**జూపాడుబంగ్లా , అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాకు చెందిన వైకాపా నాయకులపై స్థానిక పోలీసుస్టేషన్లో ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. జూపాడుబంగ్లాలకు చెందిన అడ్డాకుల ఆనందమ్మ, సువార్తమ్మ, సంతోషమ్మ, పెద్దకాంతమ్మలు తమ ఇంటి స్థలాల్లో ఇంటి నిర్మాణం చేస్తుండగా అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కిరణ్ కుమార్‌రెడ్డి, జంగాల పెద్దన్న, పెద్ద తిరుపాలు, షర్ఫొద్దీన్, గౌండ గోవర్ధన్, నరసింహ, వాలెంటీర్ శ్రీకాంత్, వెంకటశివుడు, కంసలి రాముడు, రవికుమార్, నడిపి నరసింహ, చిన్న బిచ్చన్న, రాముడులు మహిళలను అడ్డుకుని, కులం పేరుతో ధూషించారని అడ్డాకుల ఆనందమ్మ మరో ముగ్గురు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పై 13 మందిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది.

## ఘనంగా పీరామొదీన్‌స్వామి ఉరుసు



విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించిన పీరామొదీన్‌స్వామి దర్గా

**పత్తికొండ, అక్టోబర్10, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో చెరువుకట్ట కింద ఉన్న పీరామొదీన్‌స్వామి ఉరుసు 116వ వార్షికోత్సవాల ఘనంగా నిర్వహించారు. పీరామొదీన్‌స్వామి ఉరుసులో పత్తికొండ పట్టణ ప్రజలు, ముస్లింలు స్వామి వారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉరుసు సందర్భంగా పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పీరామొదీన్ స్వామి చెరువుకట్ట కింద ఉన్న రైతులు, ఆయకట్టు కింద పనిచేసే రైతులు తమ పంటపొలాలల్లో పంటలు బాగా వస్తాయని స్వామికి మొక్కుబడులు చెల్లించుకోవడంతోపాటు పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు కొలిమి ఉసేన్‌సా, పీరా, బి.లాలు, రసూల్, మీరా ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## లోన్‌యాప్స్ బెదిరింపు కాల్‌కు టోల్‌ఫ్రీనం.1930

**నంద్యాల విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటవల జరుగుతున్న లోన్‌యాప్ సంఘటనలపై ప్రభుత్వం సమస్యను సిరియస్‌గా తీసుకుంది. ఇకమీదట ఏపీలో ఏవరైనా లోన్‌యాప్ నుంచి బెదిరింపు కాల్స్ వస్తే టోల్‌ఫ్రీ నం.1930కి కాల్‌చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసింది. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన అనివచ్చే లింకులను ఎట్టిపరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని మీ బ్యాంకు వివరాలైన పిన్‌నంబర్, అదార్, ఓటిపి వివరాలు తెలియని వ్యక్తులకు ఇవ్వకూడదన్నారు. వాట్సాప్, ఫెస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్‌లో వచ్చె లింకులను తెరవకూడదు. ఏదైనా యాప్ లింకులను ఓపెన్ చేసినప్పుడు మీ కాంట్రాక్టు కెమెరా, మీడియా గాలరీలకు సంబంధించిన పర్మిషన్లు ఇవ్వకూడదు. ఇటీవల కాలంలో ఈ అధార్‌కు ఓటర్ ఐడి లింకుకోసం ఫెక్ మెసెజ్‌లు వస్తున్నాయని అలాంటివి దృష్టిలోపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో పరిస్థితులకనుగుణంగా ప్రజలకు మార్పుకోసం ఈటోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామన్నారు. అందరు ఉపయోగించుకొని లోన్‌యాప్‌లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

## కూలిన మట్టిమిద్దె - తప్పిన ప్రమాదం

**మహానంది, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టిమిద్దె కూలిపోవడం జరిగింది. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి పడకండ్ల రాంబాబు అనే వ్యక్తి మట్టిమిద్దె ఆదివారం రాత్రి వర్షానికి అకస్మాత్తుగా కుప్పకూలింది ఆ సమయంలో ఇంట్లో ఏవరులేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. సంఘటన స్థలంలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఇంటియజమానులు ఊపిరిపీల్చుకున్నారు.

## మహిళ టిడిపి కార్యకర్త మృతి - పార్టీకి తీరనిలోటు-భూమా

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో ఐదవ వార్డు నడిగడ్డ ప్రాంతానికి చెందిన టిడిపి సీనియర్ పార్టీ కార్యకర్త నాయకురాలు మృతిచెందడం పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన బౌతికాయానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబానికి ప్రాగాఢసానుభూతిని తెలిపారు. నడిగడ్డ ప్రాంతంలో టిడిపి నాయకులు బాషా వారి తల్లి మృతిచెందడం బాదకరమన్నారు. కుమారుడు బాష టిడిపి పార్టీలో కొనసాగిస్తు ఆప్రాంతంలోని మహిళాకార్యకర్తలకు అండగా ఉంటూ టిడిపి ప్రభుత్వంలో ఎన్నోసంక్షేమ పథకాలు ఆప్రాంతవాసులకు అందించిన ఆ కార్యకర్త పార్టీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.

## కెజిబివి సిబ్బందిపై చర్యలేవి?



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జెఏసీ నాయకులు

**నంద్యాల విద్య, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** జిల్లావ్యాప్తంగా కెజిబివి పాఠశాలల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని అనేక సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని రాయలసీమ విద్యార్థి జెఏసీ నాయకులు ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్‌ను కలిసి బండిఆత్మకూరు కెజిబివి పాఠశాలలో జరిగిన విద్యార్థి ఆత్మహత యత్నంపై ఫిర్యాదు చేశారు. ఆత్మహత్య యత్నం జరిగి 25 రోజులు గడిచినా బాధ్యులపై చర్యలు తీసుకోవ డంలో విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారని జెఏసీ చైర్మన్ రాజునాయుడు, కన్వీనర్లు కోలా వెంకటట్, వేణురెడ్డిలు తెలిపారు. కస్తూరి పాఠశాలల్లో ఎస్‌ఓలు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులచే కాళ్లు, చేతులు వత్తించుకుంటూ తిట్లు తిడుతూ కొడుతున్నారని ఆ విద్యార్థియే బహిరంగంగా విడియో విడుదల చేసినా అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమే మిటని వారు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా కస్తూరిబా సాంఘీక సంక్షేమ, గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించని పక్షంలో విద్యార్థి బరోసా దీక్ష పేరుతో ఈనెల 20,21 తేదిల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు వారు తెలిపారు. విద్యాశాఖాధికారులు మాముళ్ల మత్తులోపడి తప్పుచేసిన విద్యార్థినిల ఆహారపదార్థాలు అమ్ముకున్నా, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసినా తూతుమంత్రంగా తనిఖీలు నిర్వహించి నెల నెల ముడుపులు తెచ్చుకుంటున్న పైస్థాయి అధికారులపై కూడ చర్యలు తీసుకోవాలని బండిఆత్మకూరు కెజిబివి ఎస్‌ఓను, టీచర్లను సస్పెండ్ చేయాలని వారు కోరారు.

డిఇఓ వివరణ: బండిఆత్మకూరు కెజిబివి పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యయత్నం సంఘటనపై త్రీమ్యాన్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని తదుపరి నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదించామని కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సి ఉందని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.

## భీమా భరోసా



మృతుడి కుటుంబానికి నగదును అందచేస్తున్న వైసిపి నాయకులు ఎల్‌కె శ్రీను

**దేవనకొండ, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు వైఎస్సార్ భీమా భరోసాగా నిలుస్తుందని కరివేముల గ్రామ సర్పంచ్ రంగమ్మ, వైసిపి నాయకులు ఎల్‌కె శ్రీనులు అన్నారు. కరివేముల గ్రామానికి చెందిన తలారి నాగన్న ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి గత కొన్నిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది. మృతిచెందిన తలారి నాగన్న భార్య నామిని అయిన అచ్చమ్మకి వైఎస్సార్ భీమా తక్షణ సహాయం కింద రూ.10వేలు సోమవారం సర్పంచ్ రంగమ్మ, వైసిపి నాయకులు ఎల్‌కె శ్రీను, ఉసేను, శ్రీనివాసులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మునేంద్రల చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఎల్‌కె శ్రీను మాట్లాడుతూ వైఎస్సార్ భీమా పేద కుటుంబాలకు ఒక వరంలాంటిదన్నారు. యాక్సిడెంటల్ ప్రమాదం కింద రూ.5లక్షలను అందిస్తుందని కావున ప్రతిఒక్కరు వైఎస్సార్ భీమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తెలుగు వెంకటేష్, జంగం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ సతీమణి జన్మదినం సందర్భంగా 2 వేల మొక్కలు నాటిన రెడ్‌క్రాస్ సంస్థ



మొక్కలు నాటుతున్న అధికారులు

**నంద్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి కాలుష్య నివారణకు ప్రతిఒక్కరు కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర ముస్లీం మైనార్టీ సలహాదారు డిఎస్ హబిబుల్లా పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర గవర్నర్ సతీమణి సుప్రవ్ హరిచందన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి కేక్‌కట్‌చేశారు. రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో 2 వేల మొక్కలను నాటారు. సంస్థ జిల్లా కోశాధికారి నాగేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, యాకుబ్, చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, డిఎఫ్ఓ రాజునాయక్‌ల అధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ శ్రీదర్‌రెడ్డి, జిల్లా చైర్మన్ పర్ల దస్తగిరి అధ్వర్యంలో ఈమొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని ప్రతిఒక్కరం తమవంతు కర్తవ్యంగా కాలుష్య నివారణ కోసం ఓజోన్ పొరను కాపాడుటకోసం మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో మార్పుల వల్ల అప్రమత్తమై ప్రతిఒక్కరం మొక్కలునాటి రాష్ట్రాన్ని, దేశాన్ని చల్లదనంతో కాపడుకుందామని పేర్కొన్నారు. నంద్యాల చెరువుకట్ట సమీపంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ చలానాలను చెల్లించి పోలీసులకు సహకరించాలి ; ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి

**కౌతాళం, అక్టోబర్10, ప్రభాతవార్త ;** గతంలో పోలీసులకు పట్టుబడిన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న చలానా కేసులకు సంబంధించి మొత్తాన్ని చెల్లించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి వాహనదారులను కోరారు. సోమవారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న వాహనాల చలానాలను స్వచ్ఛందంగా చెల్లించాలని, లేనిపక్షంలో పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే పెండింగ్ చలానాలను ఆన్‌లైన్‌లో చెక్ చేసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. వాహనాల తనిఖీ సమయంలో వాహన యజమానులు అనవసరంగా రాద్ధాంతం చేయరాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.

# రాయితీ పేరుతో రైతులను బురడీ కొట్టిస్తున్న ప్రభుత్వం?


ప్రవేటు గోడౌన్స్‌లో విక్రయానికి సిద్దంగా ఉన్న శనగలు

**కోవెలకుంట్ల,అక్టోబరు 10,ప్రభాతవార్త :** రైతుల కోసం ప్రభుత్వం అది చేస్తుంది ఇది చేస్తుంది మాది రైతు ప్రభుత్వం అని ముఖ్యమంత్రి, మంత్రులు,శాసన సభ్యులు చివరికి గ్రామాల్లో చోటా నాయకులు నిత్యము ఊపదంటు గొప్పలు, ఊదరగొట్టుతుంటారు. అయితే రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్నది ఇది అనే తేలేసరి నివ్వెర పోతున్నారు. ఏటా రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్ రైతులకు శనగ విత్తనాలు రాయితీ ఇస్తు పంపిణీ చేస్తుంది. ప్రతి ఏడాది సెప్టెంబరు, అక్టోబరు మాసములో ప్రభుత్వం చిన్న సన్నకారుల రైతులకు కోసం రాయితీతో శనగ విత్తనాలు పంపినీ చేయడము పరిపాటి.అయితే గత తెలుగు దేశం ప్రభుత్వం హయాములో రైతులకు ప్రభుత్వం రాయితీ ఏకంగా 33శాతము ఇచ్చేది.దీనికి తోడు అ సమయంలో మార్కెట్‌లో శనగల ధర దాదాపు 7000నుండి 8000 వరకు పలికేది దీనితో రాష్ట్రం ప్రభుత్వం 33శాతము రాయితీ ఇస్తు సన్న చిన్నకారు రైతులను అదుకునేది. దీనితో రైతులు ఎగబడి రాయితీ శనగలను కొనుగోలు చేసి విత్తనాలు వేసుకునే వారు .కాని వైసిపి ప్రభుత్వం అధికారములోకి వచ్చిన పిదప శనగల ధర పూర్తిగా పడి పోయింది. ముఖ్య మంత్రి అధికారములోకి రాక మునుపు పాదయాత్ర సమయంలో శనగలకు రూ 8000 దరలో కొనుగోలు చేస్తామని అలాగే ధరల స్థిరీకణ చేస్తామని చెప్పారు.దీనితో రైతులు అయన వెంట నడిచారు. అయితే అధికారములోకి వచ్చిన శనగలకు గిట్టుబాటు ధరలేదు.దరలస్థిరీకరణ గాలికి పోయింది.దీనితో తోడు గత ఏడాది అతిసృష్టితో చీడపీడల వల్ల శనగ రైతులు బారీగా నష్ట పోయారు. పోయిన పర్వాలేదు.కాని గిట్టు ధర ధర కనుచూపు మేరలో కనిపించక పోయే .అయితే రైతులు మొక్క బోని విశ్వాసముతో రబీలో శనగ సాగుకు సమాయత్తము అయ్యారు. అయితే ఈ సారి రాయితీ అదిక మొత్తంలో ఉంటుందని అశించిన రైతుకుల నిరాశ మిగిలింది.ఒక వైపు మార్కెట్‌లో ధర లేదు. గతంలో పడించిన పంటను అమ్ముకుందామంటే ధర లేదు. కాని తిరిగి విత్తన సీజన్ రానే వచ్చే అయితే రాయితీ అయితో అయిన శనగలు సరి అయిన దరకు ఇస్తారని అశించారు. కాని అని వారి అశలను అడిఅశలు చేస్తు ప్రభుత్వం మార్కెట్ దర కంటే దాదాను 2000అదికంగా నిర్ణయించారు. అయిన సరే రాయితీ అయిన ఎక్కువ మొత్తంలో ఉంటుందని అనుకుంటే అది కూడా కేవలము 25శాతము మాత్రమే నిర్ణయించారు. దీనికి తోడు బయట మార్కెట్‌లో శనగలు క్వింటాలు రూ 4700ఉండగా ప్రభుత్వం రైతులకు ఇచ్చేపూర్తి దర రూ 6456 నిర్ణయించారు. దీనికి తోడు రాయితీ కూ 25శాతము కేటాయిస్తు రాయితీ పోగా క్వింటాలకు రైతులు చెల్లించాల్సి ఏకంగా రూ 4842 నిర్ణయించారు. దీని బట్టి చూస్తే ప్రభుత్వం రైతులకు రాయితీ ఇస్తుందా? లేక రైతుల సొమ్మును లాక్కుంటుందా? అనే అనుమానము కలుగు తుంది.రైతుల కోసం మేము ఎంతో చేస్తున్నామని చెప్పిన మాటలు గాలి బుడగలా? అని రైతులు అంటున్నారు. దీనితో తోడు గతంలో మండలానికి 5000వేల క్వింటాలకు పైగా సరఫరా చేసేవారు కాని ఈ సారి జిల్లా మొత్తం 7300క్వింటాలు మాత్రమే సరఫరా చేశారు. ఇదేమంటు ఉలుకు పలుకు లేదు.గతంలో ఒక్క కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లోనే ఒక్కోక్క మండలానికి 4000నుండి 5000వేల క్వింటాల్లు సరఫరా చేసేవారు. కాని ఈసారి నంద్యాలజిల్లా వ్యాప్తంగా 7300క్వింటాలు సరఫరా చేస్తున్నారు అది కూడా గతంలో లాగా కాకుండగా రైతుల వద్ద నుండి ముందే రాయితీ సొమ్ము తీసుకుని నాల్గు రోజులకు వాటిని సరాఫరా చేస్తున్నారు. అందులో బాగంగా నంద్యాల జిల్లాలోని నంద్యాలకు 250క్వింటాల్లు,పాణ్యంకు 200,గడివేములకు 200, బనగానపల్లెకు 550,డోన్‌కు 300,బేతంచెర్లకు 300, ప్యాపిలికి 200, నందికోట్కూరుకు 200,మిడుతూరుకు 300, పగిడాలకు 200జూపాడుబంగ్లాకు 300,అత్మకూరు 100, పాములపాడుకు 150,కొత్తపల్లెకు 150,అళ్లగడ్డకు 400, చాగలమర్రికి 400,రుద్రవరముకు 100, గోస్పాడుకు 400,కోవెలకుంట్లకు 700, దొర్నిపాడుకు 200, ఉయ్యాలవాడకు 700, సంజామాలకు 600, కొలిమిగుండ్లకు 200 అవుకు200 క్వింటాళ్లుసరాఫరా చేస్తున్నారు.దీనితో బట్టి చూస్తే రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికేనా? లేక రాయితీ బట్టి చూస్తే ఎవరు కొనుగోలుకు అసక్తి చూపడము లేదని చెప్పాలి,.బహిరంగ మార్కెట్‌లో కి ్వంటాలు దర రూ 4700ఉండగా ప్రభుత్వం ఏలా రాయితీ లేకుండా రూ 6856 ఎలా నిర్ణయం తీసుకుంటుందనే విమర్శలు ఉన్నాయి,గతంలో రాయితీ ఈశనగలు అంటే నాయకుల ముందుండి వాటి పంపిణీకి హజరు కావడానికి ఎగబడేవారు కాని నేడు ఏ నాయకుడు వాటి పంపిణీకి అసక్తి చూపడము లేదనే అరోపనలు ఉన్నాయి.అలాగే గతంలో ఒక్క కోవెలకుంట్ల వ్యవసాయ సభ డివిజన్‌లోనే దాదాపు 18000వేల క్వింటాలు ప్రభుత్వం రాయితీ శనగలు సరఫరా చేసేవారు కాని నేడు నంద్యాల జిల్లాకు మొత్తం 7300 క్వి ఒటాలులు సరఫరా అంటే ఈప్రభుత్వానిక రైతులపై ఎంతో ప్రేమ ఉందో ఇట్లే కనిపిస్తుంది కదూ?

## మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.7లక్షలు మంజూరు


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**వెలుగోడు,అక్టోబర్ 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోయరేవుల గ్రామంలోని సామేలు అనే రైతు పంట నష్టాలతో అప్పుల భాధలతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. ఈ విషయాన్ని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పంధించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వారి కుటుంబానికి రూ.7లక్షలు మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే ఆచెక్కును మృతుని భార్యకు అందజేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మట్టిఖర్చులకు వైఎస్సార్ భీమా రూ.10వేలు అందజేత


భీమా నగదును అందచేస్తున్న శేషిరెడ్డి

**ఆదోని,అక్టోబరు 10,ప్రభాతవార్త :** గత పదిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో నరేష్ అనే యువకుడు గాయపడి తలకు బలమైన గాయాలై చావుబ్రతుకుల మద్య పోరాడి ఆదివారం తుదిశ్వాస విడిచారు. నరేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండిగిరి మాజీ సర్పంచ్,ఇంచార్జ్ శేషిరెడ్డి వారి కుటుంబానికి వైఎస్సార్ భీమా కింద తక్షణసాయంగా (అంత్య క్రియల నిమిత్తం) రూ.10వేలు సోమవారం అందచేశారు. వైఎస్సార్ భీమా కింద మరో రూ.5లక్షలు నేరుగా నామినిగా ఉన్న కురవ పల్లవి అకౌంట్‌లో పడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీలు చంద్రశేఖర్,నాగరాజు,వాలంటరీ అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సుజాతమ్మ ఆకస్మిక మృతి

– పూలమాలవేసి నివాళులర్పించిన బీసీ బ్రదర్స్


సుజాతమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న బీసీ రాజారెడ్డి, బీసీ బాలతిమ్మారెడ్డి

**బనగానపల్లెరూరల్,అక్టోబర్10,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన కీ.శే.పి.ఎల్.ఎన్.కుమార్ మాతృమూర్తి పాలూరు సుజాతమ్మ(68)సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోదరులు,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బీసీ బాలతిమ్మారెడ్డిలు నివాసానికి చేరుకుని ఆమె భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బీసీ బ్రదర్స్ వెంట వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్ తదితరులు ఉన్నారు.

## కర్నూలు ప్రభుత్వ పెద్ద ఆసుపత్రి ఓపి ఇచ్చు సేవల పెంపు

**కర్నూలు క్రైమ్, అక్టోబర్,10,ప్రభాతవార్త ః** –కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఓపి సేవలు సమయపాలన గురించి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు అడిషనల్ డిఎం సూపరిటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల రద్దీ దృష్ట్యా నిత్యం వందలాది మంది పేషెంట్లు వస్తున్న ఎడల సమయ పాలన పెంచినట్లు తెలిపారు.నేటి నుండి ఓపి టికెట్స్ ఉదయం 8నుండి ఇవనున్నట్లు తెలిపారు. ఓపి విభాగాలు యందు ఉదయం9గంllు డాక్టర్స్ మరియు సిబ్బంది అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు.లేనియెడల వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ హాస్పిటల్ నేపథ్యంలో ప్రతి ఒక్క పేషంట్స్ తప్పకుండా ఆధార్ కార్డు మరియు సచివాలయంలో పంపిణీ చేసిన డిజిటల్ హెల్త్ ఐడి వెంట తీసుకొని రావాలని తెలిపారు.ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఐడి ద్వారా వారి ఆరోగ్య సమస్యలను వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లో ప్రతి ఒక్కరు ఐడి నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటి సూపరిటెండంట్ డా .ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.



## రూ.2 .6కోట్లతో ఉర్దు పాఠశాల గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**నందికొట్కూరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త:** పట్టణంలో రూ.2.6 కోట్లతో జిల్లా పరిషత్ బాలికల ఉర్దు పాఠశాలకు సంభంధించిన 12 నూతన గదుల నిర్మాణానికై నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ భూమి పూజ చేశారు. సోమవారం సుబ్బరావుపేట ఎం.పి.పి.ఎస్.పాఠశాల ఆవరణంలో నాడు-నేడు ఫేస్-2 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల కొరకు పాఠశాలలను అన్ని హంగులతో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి ఉన్నస్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. మూడు రాజధానులపై ఆయన మాట్లాడుతు అభివృద్ధి అంతా ఒకే ప్రాంతంలో జరగడం వలన మనం సర్వం కోల్పోయి రావలసి వచ్చిందని అది తిరిగి పునరావృతం కాకూడదన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని అందులో భాగమే వికేంద్రీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు.అమరావతిలో శాసనసభ, విశాఖపట్టణంలో పరిపాలన విభాగం, కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఇందులో మరో ఆలోచనలేదని ఆయన అన్నారు. కొంత మంది ఒకే రాజధాని ఉండాలని రైతులను రెచ్చగొడుతు వారి ఉనికిని చాటుకుంటున్నారని జగన్ ప్రభుత్వం చేసేదే చెబుతుందని ఎవరు ఎన్ని అడ్డంకులు కలిగించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నందికొట్కూరు మార్కెట్ యార్డు పాలకమండలి కాలపరిమితి ముగిసిందని కొత్త పాలకమండలిపై అడగగా ప్రభుత్వానికి నివేదిక పంపామని అది రాగానే కొత్త పాలకమండలి ఏర్పాటు అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ హాజీ అబ్దుల్ షకూరుమియ్య, కౌన్సిలర్లు దేశెట్టి సుమలత, జాకీర్‌హుశ్శేన్, బ్రాహ్మకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ హారిసర్వోత్తరెడ్డి, యం.పి.డి.ఓ.శోభారాణి, యం.ఇ.ఓ. ఫైజున్నీసాబేగం, డిప్యూటి తహాసిల్దార్ పద్మావతి, జడ్పీటిసి అక్తర్, ప్రధానోపాధ్యాయురాలు అక్తర్‌భాను, సి.ఐ.విజయబాస్కర్, మున్సిపల్ డి.ఇ. నాయబ్‌రసూల్, ఎ.ఇ.భానుప్రతాప్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరు మార్పుపై నిరసనగా మూడురోజులు రిలే నిరాహార దీక్ష..!

– మాజీ శాసనసభ్యులు మీనాక్షినాయుడు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

**ఆదోని,అక్టోబరు 10,ప్రభాతవార్త :** తెదేపా వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎన్‌టిఆర్ విశ్వవిద్యాలయం పేరు మార్పుపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన వైఖరి మానుకోవాలని ఇందుకు నిరసనగా నందమూరి సర్కిల్ సాక్షిగా మూడు రోజులు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు మాజీ శాసనసభ్యులు మీనాక్షినాయుడు తెలిపారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ విశ్వవిద్యాలయాన్ని వైఎస్సార్ విశ్వ విద్యాలయంగా పేరు మారుస్తున్నందుకు నిరసనగా ఈ నెల 13,14,15వ తేదీల్లో పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ నందు మూడురోజులు రిలేనిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు. తెదేపాకి చెందిన కార్యకర్త నుంచి నాయకుల వరకు ప్రతిఒక్కరు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని అలాగే విజ్ఞులైన నా సోదరులు కొంతమంది కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని నా 40ఏళ్ల రాజకీయంలో మీ అందరికి ఎంత చేసానో నాకు..మీకు..బాగా తెలుసని పార్టీ టికెట్ అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. రానున్నది మన ప్రభుత్వమేనని చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసే భాధ్యత మనందరిదని అందరం కలిసికట్టుగా పనిచేద్దాం రాష్ట్రంలో తెదేపా జెండాను ఎగురవేద్దామన్నారు. ఎన్‌టిఆర్ యూనివర్సిటీ పేరు మార్పుపై నిరసనగా రిలే నిరాహార దీక్షకు మద్దతుగా తెదేపా కుటుంబ సభ్యులందరు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అసమ్మతివర్గానికి,పసుపు దళాన్ని ఉద్దేశిస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి బుద్దారెడ్డి,మండల అధ్యక్షుడు బసవరాజు, టిడిపి జిల్లా రైతు అధ్యక్షుడు శేష్‌రెడ్డి,టిడిపి బిసి సెల్ కార్యదర్శి తిమ్మప్ప,దొడ్డనగేరి శివప్ప,టిడిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి లక్ష్మినారాయణ,మాజీ కౌన్సిలర్ బాలాజీ, ఐటిడిపి టౌన్ అధ్యక్షుడు సజ్జద్‌హుస్సేన్,అల్తాఫ్,ఆరిఫ్, మాభాష,మల్లికార్జున,శ్రీనివాస్ ఆచారి,బసన్న,మాంత్రికి రాము,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్క్‌డైరీలో చోరీ చేసిన దొంగలు అరెస్ట్


పట్టుబడిన నింధితులు,డబ్బును చూపుతున్న డిఎస్పీ,సిఐ

**ఆదోని రూరల్,అక్టోబరు 10,ప్రభాతవార్త :** ఈ నెల 5వ తేదీన రాత్రి ఆస్పరి రోడ్డులోని శ్రీ లక్ష్మినరసింహ కాలనీలో ఇంటి నం.3/130–1పై అంతస్తులో తిరుమల మిల్క్‌డైరి కార్యాలయం నందు గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన విషయం పాఠకులకు విధితమే. తిరుమల మిల్క్ డైరీ బ్రాంచ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు తాలుక పోలీస్‌స్టేషన్‌లో ఈ నె 6న క్రైం.నం.104/2022 యు/ఎస్ 457,380ఐపిసి కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా తాలుక సిఐ మహేశ్వరరెడ్డి,ఎస్ఐ గోపాల్‌రెడ్డి,పెద్దతుంబళం పిఎస్ ఎస్ఐ వి రమేష్‌బాబులు దర్యాప్తులో భాగంగా కర్నూలు నుండి డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్‌టీంను రప్పించి నేర స్థలాన్ని పరిశీలించడం జరిగింది. దీని ద్వార లభించిన ఆధారాలను మరియు సాక్షులను విచారించి సిసి ఫుటేజ్ మరియు సాంకేతిక ఆధారాల ద్వార అనుమానితులను గుర్తించి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్ పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం అనంతపురం జిల్లా గుత్తి టోల్‌గేట్ దగ్గరలో ఉన్న ధష్‌మేష్ పంజాబీ ధాబా వద్ద అనంతపురం జిల్లాకు చెందిన కలగళ్ల నరేష్‌యాదవ్,మదసరి శ్రీనివాసులు,మేకల రాజశేఖర్‌లను పట్టుకుని అరెస్టు చేసినట్లు డిఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. నింధితుల వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నింధితులను పట్టుకోవడంలో ప్రత్యేక చొరవ చూపిన సిఐ మహేశ్వరరెడ్డి,ఎస్ఐలు గోపాల్‌రెడ్డి,రమేష్‌బాబు,ఏఎస్ఐ మోహన్‌కృష్ణ,హెచ్‌సి హాజీ భాష,పిసి కాసీం, రామకృష్ణలను డిఎస్పీ అభినందించారు.

## కళ్యాణమండప నిర్మాణానికి రూ.10లక్షలు ఎమ్మెల్యే విరాళం

–నూతనంగా నిర్మించి సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే


రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**వెలుగోడు,అక్టోబరు10,ప్రభాత వార్త :** ఎంపీటీసీ ఎన్నికల సమయంలో వెలుగోడు పట్టణంలోని జమ్మీనగర్ తాండా వాసులకు కళ్యాణ మండప నిర్మాణానికి అర్థికసహాయం అందజేస్తాని ఇచ్చిన హామీప్రకారం కాలనీవాసులకు శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ ఇడ అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సయంలో శ్రీ సేవాలాల్ దేవాలయం నందు వివాహ, ఇతర శుభకార్యాలయాలకు తమకు కళ్యాణ మండపం అవసరం ఉందని తన దృష్టి తీసుకోనిరావడం జరిగిందన్నారు. నిర్మాణ సమయంలో తనవంతు సహాయం అందజేస్తానని హామీ ప్రకారం కాలనీ పెద్దలకు రూ.10లక్షల నగదును వారికి అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను అయన ప్రారంభించారు. అలాగే వెలుగోడు పట్టణంలోని ప్రజలు పండగ సమయాలలో శమీ వృక్షం వద్ద ఇబ్బంది ఎదుర్కొంటున్నారని మేజర్ గ్రామ సర్పంచ్ వేల్పుల జయపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి భక్తులకు ఇబ్బంది లేకుండా సిసి రోడ్డు నిర్మించాలనిసర్పంచ్‌ను సూచించారు. దీంతో సర్పంచ్ జయపాల్ 14 అర్థిక నిధులతో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మించాలని రోడ్డును అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, వైకాపా మండల పట్టణ అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఇలియాస్‌ఖాన్,రాంమోహన్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, ఎంపీటీసీలు శంకర్‌నాయక్, చాంద్‌బాషా, నసురుద్దీన్, షంషీర్‌అలి, గోవర్ధన్, రఘుస్వామిరెడ్డి, వెల్దర్ ఖాదరవలి, వలి, అరీఫ్, గోవిందు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వైపు పరుగులు

– గడప గడప మన ప్రభుత్వం 45 రోజులు

– టిడిపివి కుళ్లు, కుతంత్రాల రాజకీయాలు


సంక్షేమ పథకాల బ్రోచర్‌తో వివరిస్తున్న ఎమె ్మల్యే

**నంద్యాల క్రైం, అక్టోబర్ 10, ప్ర భాతవార్త:** ము ఖ్యమంత్రి అధికారం చేపట్టిన నుంచి రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగు లు తీస్తుం దని నంద్యా ల ఎమె ్మల్యే శిల్పా రవి చం ద్రకిశోర్‌రెడ్డి అన్నా రు. సోమవారం నం ద్యాల పట్టణంలోని 17 వ వార్డు విశ్వన గర్‌లో ఎమ్మెల్యే గడప గడపకు మనప్రభుత్త కార్యక్రమాన్ని ఆవార్డు కౌన్సిలర్ సు బ్బలక్ష్మి, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడుతో కలిసి పర్యటన సాగించారు. ముం దుగా ఆవార్డు ప్రజలు ఎమ్మెల్యేకు అపూర్వస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌రెడ్డి అదేశాల మేరకు గడప గడప మన ప్రభుత్వం నందా ్యల నియో జకవర్గంలో 45 రోజుల పర్యటన సాగిందన్నారు. గ్రామాలు, పట్టణవార్డుల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రినికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. గతంలో తెదేపా పాలకులు ఎన్నికల సమయంలో ప్రజల వద్దకే వచ్చేవారని ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలు అందుతున్నాయా లేదా అని వైసీపీ పార్టీ ఎమ్మెలే ్యలు గడప గడప తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం వద్దకు తీసుకుపోయి పరిష్కరించడంలో విజయవంతం అవుతున్నాయి. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కృషిఎనలేనిదని కొనియాడారు. టిడిపివి కుళ్లు, కుత ంత్రాల రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు పాల్పడిన వైసీపీ వైపే ప్రజలు ఉన్నారని తెలిపారు. సంక్షేమమంటే ఒక వైయస్ జగన్‌రెడ్డికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డి, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, రాష్ట్ర దృశ్య కలల డైరెక్టర్ సునీత అమృతరాజు, మాజీ కౌన్సిలర్ దేశం సుదాకర్‌రెడ్డి, వైసీపీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జగన్‌ప్రసాద్, లోకేష్, ఓబయ్య, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్ జాకీర్ ఉశేన్, ఎఇ రామయ్య, చంద్రశేఖర్‌లు ఉన్నారు.

## వెంకటపతిరాజు సతీమణికి పరామర్శ


ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుంటున్న టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి

**కౌతాళం, అక్టోబర్10, ప్రభాత వార్త ;** టీడీపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు సతీమణి గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని పంజాగుట్టలోని అశ్విని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆస్పత్రికి చేరుకుని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించారు. ఆయనతో పాటు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, జిల్లా కార్యదర్శి కొత్రేష్గౌడ్, శ్రీధర్ ఉన్నారు.

## చర్చి నిర్మాణానికి లక్ష విరాళం



**కౌతళం, అక్టోబర్ 10, ప్రభాతవర్త :** మండల పరిధిలోని పొదలకుంట మదిరే గ్రామంలో చర్చి నిర్మాణానికి బాలానాగిరెడ్డి రూ లక్ష విరాళంగా అందించారు. ఈ మేరకు మండల వైసీపీ నాయకులు దేశయ్ కృష్ణ సోమవారం ఈ మొత్తాన్ని గ్రమ వైసీపీ నాయకులు మల్లయ్య, వెంకటేష్, తిమ్మప్ప ముకప్ప, సమక్షంలో నగదు అందచేశారు.ఋణం మర్చి పోలేమని హరిజన ముకప్ప, హరిజన, నగేష్‌లుకి ప్రత్యేక ధన్యదములు తెలుపుకున్నారు.

## పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను గడుపులోపు చెల్లించండి...


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైమ్,అక్టోబర్, ప్రభాతవార్త ః–** కర్నూలు నగరంలోని వాహదారులు పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను వాహదారులు ఈ–చలాన్ ఆప్ ద్వారా గాని ఎపి పోలీస్ సేవా ఆప్ ద్వారా గాని మీసేవా లో గాని చెల్లించాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సూచించారు.కర్నూలు జిల్లా వాహనదారులు తమ మొబైల్ ఫోన్‌లలో గూగుల్ ప్లే స్టోర్ కి వెళ్ళి ఈ–చలాన్ ఆప్ గాని ఎపి పోలీస్ సేవా ఆప్ గాని డౌన్లోడ్ చేసుకోని తమ వాహనాల నెంబర్లను ఎంటర్ చేసి ఈ చలాన్ చెక్ చేసుకోవాలని తమ వాహనాలకు చలానాలు పెండింగ్‌లో ఉంటే చెల్లించాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటలో విడుదల చేశారు.వాహనాల పై ఉన్నటువంటి పాత చలానాలను కట్టాలని చలానాలు పెండింగ్‌లో ఉంటే ఆన్లైన్ ద్వారా లేదా మీ సేవా కేంద్రాలలో కట్టాలన్నారు.పెండింగ్ చలనాల రికవరీలో భాగంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారన్నారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.పెండింగ్ చలనాలు ఉంటే చెల్లించి పోలీసులకు సహాకరించాలన్నారు.వాహనాలపై ఉన్న జరిమానాలను గడువులోగా చెల్లించక పోయినా దురుసుగా వ్యవహారి ంచినా వాహనాలు జప్తు చేసి కోర్టు కు అప్పగించడమే కాకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.కర్నూలు పోలీసు వారు హెచ్‌టిటిపిఎస్://ఎపిఈచలాన్.ఒఆర్‌జి/ఇచ్చిన లింకును క్లిక్ చేసి తమ వాహనం నెంబర్ ఎంటర్ చేసి పెండింగ్ ఈ చలానాలను చెక్ చేసుకోవచ్చున్నారు.ఆన్లైన్ యాప్ లను వినియోగించి గాని లేదా మీ సేవాలో గాని ఫోన్‌పే లేదా యుపిఐ యాప్‌ల ద్వారా వాహనాల పై ఉన్న పెండింగ్ చలనాలు కట్టి పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ; ఎమ్మెల్యే కాటసాని


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**పాణ్యం, అక్టోబర్10, ప్రభాతవార్త ;** పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మండలంలోని పిన్నాపురం గ్రామంలో సోమవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరిగి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేతో గ్రీన్ సోలార్ భూములిచ్చిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని, కరకట్టకు బాంబులతో దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం గానీ, పునరావాసం కల్పించాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు, అర్హత ఉన్న వారికి పింఛన్లు అందలేదని, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాని, ప్రజలు ఎమ్మెల్యే కాటసానిని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ భూమి సాగులో ఉన్న రైతులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. గ్రామంలో ఎలాంటి భూమి ఆధారం లేని నిరుపేదలకు గ్రీన్ కో యాజమాన్యంతో మాట్లాడి వారికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. పార్టీలు, కులాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు, ప్రజారంజక పాలన అవినీతి రహితపాలన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నాడన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై నిందారోపణలు చేయడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేసి భారీ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకుందామని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హుసేన్‌బి, సర్పంచ్ వెంకటకృష్ణయ్య, తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చందమామబాబు, వీరయ్యస్వామి, ప్రదీప్‌రెడ్డి, సత్యాలు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.